RNI:TS-28-0030298

తెలంగాణ

డైలీ న్యూస్ ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 272 శుక్రవారం, అక్టోబర్ 23, 2026 , పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

హైదరాబాద్‌లో
‘అలయ్ బలయ్’..

- అట్టహాసంగా ప్రారంభమైన వేడుకలు
- నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అలయ్ బలయ్ వేడుకలు
- మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఆయన కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం
- ‘నషా ముక్త్ భారత్’ థీమ్‌తో ఈ ఏడాది వేడుకల నిర్వహణ
- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా సాంస్కృతిక ప్రదర్శనలు



హైదరాబాద్ :హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఏటా నిర్వహించే ‘అలయ్ బలయ్’ సాంస్కృతిక కార్యక్రమం ఈరోజు అట్ట హాసంగా ప్రారంభమైంది. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఆయన కుమార్తె బండారు విజయలక్ష్మిల నేతృత్వంలో ఈ వేడుకలు జరుగుతున్నాయి. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను చాటిచె బుతూ, ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం.ప్రతి ఏటా దసరా తర్వాత కులమతాలు, రాజకీ యాలకు అతీతంగా అందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఈ కార్య క్రమంలో తెలంగాణ జానపద కళారూపాలను ప్రదర్శిస్తున్నారు.

జనగణనలో కులగణన చేసి ఎవరూ చేయని సాహసం చేశాం

- వందేళ్లలో ఎవరూ చేయని పని తమ ప్రభుత్వం చేసిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.
- ఏడాదిలోనే కులగణన పూర్తి చేసి దేశానికే ఆదర్శంగా నిలిచామని పునరుద్ధాటించారు.



హైదరాబాద్ :ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలుస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు తెలంగాణ ప్రభుత్వం ఘనంగా నివాళులర్పించింది. వారి కుటుంబాలకు అండగా ఉంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. పోలీస్ అమరవీరుల కుటుంబా లకు అందించే పరిహారాన్ని భారీగా పెంచామని వెల్లడించా రు. 2028 నాటికి పోలీస్ శాఖలో అన్ని ఖాళీలను భర్తీ చేస్తామని ప్రకటించారు. హైదరాబాద్ గోషామహల్ స్టేడియంలో జరిగిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో మహిళా భద్రత, డ్రగ్స్ గంజాయి సైబర్ నేరాల కట్టడి, కల్తీ ఆహారంపై ప్రభుత్వ చర్యలపై సీఎం వివరాలు వెల్లడించారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా హైదరాబాద్ గోషామహల్ స్టేడియంలో నిర్వహించిన పోలీస్ స్మారక పరేడ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డీజీపీ సీవీ ఆనంద్‌తోపాటు పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

2047 నాటికి
వికసిత్ భారత్‌ను నిర్మించాలి



హైదరాబాద్, అక్టోబర్ 22: దేశ ప్రజలందరికీ మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అలాయ్ బలాయ్, విజ యదశమి శుభాకాంక్షలు తెలిపారు. 2047 నాటికి భార తదేశాన్ని వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆకలి, దప్పులు లేని సమా జాన్ని నిర్మించడంతో పాటు అవినీతికి, అఘాయిత్యాలకు తావులేని దేశంగా భారత్‌ను అభివృద్ధి చేయాలని ఆకాం క్షించారు.గతంలో భారతీయుల మధ్య ఉన్న విభేదాలను బ్రిటిష్ పాలకులు తమకు అనుకూలంగా మలుచుకుని దేశాన్ని పాలించారని, ఆ క్రమంలో మన సంస్కృతి, సంప్రదాయాలను దెబ్బతీశారని గుర్తుచేశారు. అందువల్ల ప్రజల మధ్య ఐక్యత, పరస్పర గౌరవం, సోదరభావం ఎంతో అవసరమని పేర్కొన్నారు.

పాలమూరు నుంచి డిండికి
నీటి తరలింపును ఆపండి

- ఉత్తమ్‌కుమార్ రెడ్డితో పాలమూరు జిల్లా నేతలు భేటీ అయ్యారు.
- డిండికి ఏదుల నుంచి కాకుండా వేరే మార్గం ద్వారా నీరు తీసుకోవాలని నేతలు కోరారు.



హైదరాబాద్ :
పాలమూరు ప్రాజెక్టుల విషయం లో కీలక పరిణామం చోటు చేసు కుంది. పాలమూరు నుంచి డిండి ప్రాజెక్టుకు నీటి తరలింపును ఆపా లని జిల్లా ప్రతినిధులు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి విజ్ఞప్తి చేశా రు. పాలమూరు జిల్లాలో పెం డింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల పనులను త్వరగా పూర్తి చేయాలని ఇరిగేషన్ మంత్రిని కోరినట్లు ఉమ్మడి పాల మూరు జిల్లా ప్రజా ప్రతినిధులు తెలిపారు. ఏదుల నుంచి డిండికి నీటిని తరలించే అంశాన్ని చర్చిం చినట్లు చెప్పారు. ఈ అంశంపై అధికారులతో చర్చించి అన్ని ప్రాంతాలకు ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చినట్లు ఉమ్మడి పాలమూరు ప్రజాప్రతినిధులు వెల్లడించారు.

మోదీ నా ఫ్రెండ్ అని చెప్పుకోవడం
గర్వంగా ఉంది



న్యూ ఢిల్లీ : భారత్‌తో తమ దేశానికి సానుకూల సంబంధాలు ఉన్నాయని, ఇరు దేశాల మధ్య ప్రయోజనాల సంఘర్షణకు తావులేదని పోలాండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ స్పష్టం చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోదీని తన స్నేహితుడిగా చెప్పుకోవడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. గురువారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని మోదీతో కలిసి నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో భారత్ పోషిస్తున్న పాత్రను ప్రశంసించారు. వాణిజ్యం, రక్షణ, సాంకేతికత సహా కీలక రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తరించడమే లక్ష్యంగా ఇరువురు నేతలు చర్చలు జరిపారు.”భారత్? వంటి శక్తివం తమైన దేశానికి నాయకత్వం వహిస్తున్న మోదీని నా స్నేహితుడిగా పిలుచుకోవడం గర్వకారణం.

2030 నాటికీ కాంగ్రెస్ గెలవలేదు- కేజ్రీవాల్‌కు పంజాబ్‌లో
పతనం తప్పదు

- దేశంలో కాంగ్రెస్ అనుసరిస్తున్న ప్రతికూల రాజకీయాల కారణంగా ఆ పార్టీ 2030 నాటికీ ఎన్నికల్లో విజయం సాధించదని అమిత్ షా పేర్కొన్నారు.
- త్వరలో పంజాబ్‌లో జరిగే ఎన్నికల్లో ఆప్‌ప్రభుత్వాన్ని ప్రజలు తగిన సమాధానం ఇస్తారని తెలిపారు.



న్యూ ఢిల్లీ : కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీని లక్ష్యంగా చేసుకుని కేంద్ర హోమంత్రి అమిత్ షా గురువారం తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశంలో కాంగ్రెస్ అనుసరిస్తున్న ప్రతికూల రాజకీయాల కారణంగా ఆ పార్టీ 2030 నాటికి కూడా ఎన్నికల్లో విజయం సాధించదని పేర్కొన్నారు. చొరబాటుదారులను కాపాడటానికే ఓట్ల చోరీ జరిగిందంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిరంతరం తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. అదే సమయంలో ఆమ్ ఆద్మీ పార్టీపై కూడా తీవ్ర విమర్శలు గుప్పించారు. వచ్చే ఏడాది పంజాబ్‌లో జరిగే ఎన్నికల్లో ఆప్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు. పంజాబ్ నుంచి ఆప్ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలిస్తారని హెచ్చరించారు. యమునా నదిని శుభ్రపరిచేందుకు చేపట్టిన రూ. 8,941 కోట్ల ప్రాజెక్టులను అమిత్ షా గురువారం ప్రారంభించారు.

మా ప్రభుత్వంలో ముదిరాజ్‌లను భాగస్వాములను చేసే
బాధ్యత నాది

హైదరాబాద్, అక్టోబరు 22 : తమ ప్రభుత్వంలో ముదిరాజ్‌లను భాగస్వాములను చేసే బాధ్యత తనదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. నాడు ఎన్టీఆర్ రూ.2లకు కిలో బియ్యం ఇస్తే.. తాము సన్నబియ్యం ఇస్తున్నామని తెలిపారు. 3.48 కోట్ల మందికి నేడు సన్నబియ్యం ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. (శుక్రవారం) హైదరాబాద్‌లో పండగ సాయన్న జయంతి సభలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. కొడంగల్ నియోజక వర్గంలో అత్యధిక జనాభా ముదిరాజులేనని తెలిపారు.ముదిరాజులు విశ్వసనీయమైన వారని కొనియాడారు. స్వాములు తన భూమిని ఆక్రమించుకొన్నప్పుడు పండుగ సాయన్న ఎదురుతిరిగారని తెలిపారు. జాం హయాంలో దొరలు పేదలభూమి ఆక్రమిస్తుంటే పేదలకు అండగా పండగ సాయన్న నిలిచారని ప్రశంసించారు.


గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు..
నియోజకవర్గాల వారీగా బీఆర్ఎస్ ఇన్‌ఛార్జీల నియామకం



హైదరాబాద్, అక్టోబరు 22 :తెలంగాణలో జరగనున్న రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి బీఆర్ఎస్ పార్టీ ప్రత్యేక ఇన్‌చార్జీలను నియమి ంచింది. ఈ మేరకు తెలంగాణ భవన్‌లో ఈ రోజు నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమావేశం అనంతరం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇన్‌చార్జీల పేర్లను ప్రకటించారు.ఈ మేరకు 6 జిల్లాల్లోని నియోజకవర్గాల వారీగా ఇన్‌చార్జీలను ప్రకటించారు. ఖమ్మం--వరంగల్--నల్గొండ,మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు నియోజకవర్గాల వారీగా సంబంధిత నియోజకవర్గాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికల కార్యాచరణను ముందుకు తీసుకెళ్లే బాధ్యతలను కేటీఆర్ ఇన్‌చార్జీలకు అప్పగించారు.

సీఎం చంద్రబాబుతో పవన్ భేటీ
స్థానిక ఎన్నికలపై చర్చ

- సీఎం చంద్రబాబు నివాసానికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెళ్లారు.
- స్థానిక సంస్థల ఎన్నికలపై చంద్రబాబు, పవన్ కల్యాణ్ కీలకంగా చర్చించారు.



అమరావతి, అక్టోబరు 22:
రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల వేళ చోటుచేసుకు ంటున్న పరిణామాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలకంగా చర్చించారు. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియపై సుప్రీంకోర్టు ఆదేశాలు, ఎన్నికల వాయిదా నేపథ్యంలో తాజా పరిస్థితులు, కూటమి పార్టీల్లో రెబల్ అభ్యర్థుల వ్యవహారం పై ఇరువురు నేతలు సమాలోచనలు జరిపినట్లు సమాచా రం. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి నెలకొన్న పరిస్థితులపైనా చర్చించినట్లు తెలిసింది.తాజా పరిణామాలపై ఆరా: పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల తుది జాబితా విడుదలను నిలిపివేయాలంటూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల ప్రక్రియలో చోటుచేసుకున్న మార్పులు, తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై ఇరువురు నేతలు అభిప్రాయాలు పంచుకున్నట్లు సమాచారం. ఎన్నికల సంఘం తదుపరి నిర్ణయం, ఎన్నికల నిర్వహణకు సంబంధించి అనుసరించాల్సిన విధానంపైనా చర్చించి నట్లు తెలుస్తోంది.రెబల్స్ వ్యవహారంపైనా చర్చ: స్థానిక ఎన్నికల్లో కూటమి పార్టీల మధ్య సమన్వయం, అభ్యర్థుల ఎంపికతో పాటు రెబల్ అభ్యర్థుల పోటీ అంశం కూడా చర్చకు వచ్చినట్లు సమాచారం.

కేసీఆర్, రేవంత్ ఒకరినొకరు
కాపాడుకుంటున్నారు



నిజామాబాద్: తెలంగాణలో రైతుల పరి స్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడిన ట్లుగా మారిందని నిజామా బాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. ఎల్‌నినో ప్రభావం ఉంటు ందని తెలిసినా కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడంలో విఫలమైందని ఆరోపించా రు. రైతులకు ఎకరానికి రూ.50 వేల పరిహారం ప్రకటించిన తర్వాతే క్రా ప్ హాలిడే గురించి నిర్ణయం తీసు కోవాలని ఆయన డిమాండ్ చేశారు.నిజామాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వంపై ఎంపీ ధర్మపురి అరవింద్ పలు విమర్శలు చేశారు.

మంత్రులు, ఎమ్మెల్యేల కార్లకు
ధరల పరిమితి



చెన్నై:తమిళనాడు ప్రభుత్వం మం త్రులు, శాసనసభ్యులకు కేటా యించే అధికారిక వాహనాల కొనుగోలుపై కొత్త నిబంధనలను అమల్లోకి తీసుకువచ్చింది. మంత్రులు, ఇతర సీనియర్ ప్రజాప్రతినిధులకు రూ. 26 లక్షల వరకు, ఇతర ఎమ్మెల్యేలకు రూ. 15 లక్షల వరకు గరిష్ఠ ధర పరిమితిని విధిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు శాసనసభ్యుల ప్రయాణ భత్యం నిబంధనలను సవరిస్తూ కొత్త గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది.

ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

నవాబుపేట, అక్టోబర్ 22 (తెలంగాణ డైలీ న్యూస్) :
తెలంగాణ రాబిన్ హుడ్, ప్రజావీరుడు పండుగ సాయన్న 174వ జయంతి సందర్భంగా కొల్లూరు గ్రామంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు నాయకులు, ప్రజలు పండుగ సాయన్న చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.?పేదల పక్షపాతి పండుగ సాయన్న మహబూబ్‌నగర్ జిల్లా కొల్లూరు గ్రామ శివారులోని మెరుగోనిపల్లిలో సాయమ్మ, అనంతయ్య దంపతులకు జన్మించిన సాయన్న ముదిరాజ్ (దాదాపు 1858–1860 మధ్య) నిజాం పాలనలోని దౌర్జన్యాలపై గళమెత్తారు. నాటి భూస్వాములు, దొరలు, దేశ్‌ముఖ్‌ల దోపిడీకి వ్యతిరేకంగా సొంత దళాన్ని ఏర్పాటు చేసి పోరాటం సాగించారు. ధనవంతులు, భూస్వాముల గోదాములను బలిమిగా తెరిచి, ధాన్యాన్ని ఆకలితో అలమటించే పేద ప్రజలకు పంచిపెట్టడంతో ఆయనకు 'తెలంగాణ రాబిన్ హుడ్'గా గుర్తింపు లభించింది. నిజాం నిరంకుశత్వానికి, భూస్వాముల పెత్తందారీతనానికి సింహస్వప్నంగా మారిన సాయన్న, భూస్వాముల కుట్రల కారణంగా 35–38 ఏళ్ల పిన్న వయస్సులోనే ప్రాణాలు కోల్పోయారు.



– ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్
ఈ సందర్భంగా నిర్వహించిన సభలో వక్తలు మాట్లాడుతూ కొల్లూరు గ్రామంలోని పండుగ సాయన్న కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆ మహనీయుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించి, ఇల్లు ఉద్యోగం కల్పించాలి. కొల్లూరు గ్రామంలో పండుగ సాయన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి.కొల్లూరును నూతన మండల కేంద్రంగా ప్రకటించి, దానికి 'పండుగ సాయన్న' పేరు పెట్టాలి. ఈ జయంతి వేడుకల్లో గ్రామ సర్పంచ్ సేవ్యా నాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. చందర్ నాయక్, పద్మశాలి సంఘం రాష్ట్ర కోశాధికారి జి. లక్ష్మీనరసింహారాజు, రెవెన్యూ సూపరింటెండెంట్ ఏ. సుధీర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సౌజన్య రాఘవేందర్, మేటి కృష్ణారెడ్డి, ఎండీ కాజా మైనుద్దీన్, కుమ్మరి రవి, బంటు లక్ష్మయ్య, బెస్త రఘు, బెస్త గోపాల్, బెస్త ఎల్లయ్య, తెలుగు కృష్ణ, చాకలి నరేష్, తెలుగు నరసింహ, తెలుగు రంగయ్య, ముదిరాజ్ సంఘం నాయకులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

బహుజన పోరాట యోధుడు పండుగల సాయన్న

- నివాళులర్పించిన పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



పరిగి,అక్టోబర్ 23 (తెలంగాణ డైలీ న్యూస్) : అన్యాయాన్ని ఎదిరించి, పేదల ఆకలి తీర్చేందుకు పోరాడిన తెలంగాణ రాబిన్‌హుడ్ పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి సందర్భంగా పరిగి పట్టణంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేశ్ రెడ్డి. ?ఈ సందర్భంగా కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ... "పండుగల సాయన్న బహుజనుల హక్కుల కోసం, పేదల ఆకలి తీర్చడం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప పోరాట యోధుడు. నిజాం నిరంకుశ పాలనలో పేదలపై జరుగుతున్న అన్యాయాలను ఎదిరించి, ధనికుల వద్ద ఉన్న సంపదను పేదలకు పంచిపెట్టిన తెలంగాణ రాబిన్ హుడ్ సాయన్న. ఆయన ఆశయాలను, పోరాట పటిమను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

చౌదరిగూడెంలో అక్రమ వాటర్ ప్లాంట్‌పై ఎస్‌ఓటీ దాడి..

- **50 మైక్రాన్ల కన్నా తక్కువ మందం గల ప్యాకెట్లు గుర్తింపు!..**
- **గుట్టుచప్పుడు కాకుండా వైన్ షాపులకు సరఫరా**

చౌదరిగూడెం, అక్టోబర్ 23 (తెలంగాణ డైలీ న్యూస్) :
రంగారెడ్డి జిల్లా చౌదరిగూడెం మండల కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా నీటిని ప్యాకింగ్ చేసి విక్రయిస్తున్న వాటర్ ప్లాంట్‌పై ఎస్‌ఓటీ పోలీసులు బుధవారం ఆకస్మిక దాడి చేశారు.పక్కా సమాచారం మేరకు చౌదరిగూడెంలోని వెంకటస్వామి వాటర్ ఫిల్టర్ (ప్లాంట్)పై పోలీసులు దాడులు నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాటర్ ప్యాకింగ్ కవర్లు కనీస ప్రమాణాలు మరియు నిర్ణీత మందం కలిగి ఉండాలి. అయితే, ఇక్కడ నిబంధనలకు విరుద్ధంగా 50 మైక్రాన్ల కన్నా తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ కవర్లలో నీటిని ప్యాకింగ్ చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ నాణ్యత లేని వాటర్ ప్యాకెట్లను స్థానిక వైన్స్ షాపులతో పాటు పలు ప్రాంతాలకు అక్రమంగా తరలించి విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది.

– ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడితే సహించబోం..



ఈ దాడి అనంతరం ఎస్‌ఓటీ అధికారులు మాట్లాడుతూ.. అనధికారికంగా, ప్రమాదకరమైన తక్కువ మైక్రాన్ల ప్లాస్టిక్ కవర్లలో నీటిని విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమా డుతున్న ఇలాంటి మోసపూరిత చర్యలను సహించేది లేదన్నారు.



నిబంధనలకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించినా ఉక్కుపాదం మోపుతామని, ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీలలో గుర్తించిన వివరాల ఆధారంగా తదుపరి చర్యల నిమిత్తం సంబంధిత శాఖ అధికారులకు పూర్తి సమాచారం అందించినట్లు వారు తెలిపారు.

పట్టభద్రులారా.. ఓటు నమోదు చేసుకోండి...

-- పరిగి డీసీఎంఎస్ సంతోష్ పిలుపు



పరిగి,అక్టోబర్ (తెలంగాణ డైలీ న్యూస్) :
పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని పరిగి డీసీఎంఎస్ డైరెక్టర్ సంతోష్ కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, విద్యావంతులైన పట్టభద్రులు ముందడుగు వేసి ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.సమాజ మార్పులోనూ, సమర్థవంతమైన ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడంలోనూ పట్టభద్రుల పాత్ర అత్యంత కీలకమని సంతోష్ పేర్కొన్నారు. డిగ్రీ లేదా దానికి సమానమైన విద్యార్హత కలిగి, నిర్దేశిత గడువు నాటికి మూడేళ్లు పూర్తయిన వారందరూ ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి అర్హులని ఆయన స్పష్టం చేశారు. అర్హత ఉండి కూడా ఓటు నమోదు చేసుకోకపోవడం వల్ల ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామ్యం అయ్యే అవకాశాన్ని కోల్పోతారని తెలిపారు.ఓటు హక్కు నమోదు ప్రక్రియకు సంబంధించిన పలు ముఖ్యమైన సూచనలను సంతోష్ పట్టభద్రులకు వివరించారు. ?ఆన్‌లైన్ ఆఫ్‌లైన్ నమోదు అర్హులైన పట్టభద్రులు ఎన్నికల సంఘం వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో గానీ, లేదా సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో నిర్దేశిత ఫారం–18 పూర్తి చేసి ఆఫ్‌లైన్ ద్వారా గానీ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తుతో పాటు డిగ్రీ ప్రొవిజనల్ లేదా ఒరిజినల్ సర్టిఫికేట్ జిరాక్స్, ఆధార్ కార్డ్, ఓటర్ ఐడీ గెజిటెడ్ అధికారితో అటెస్టేషన్ చేయించిన పత్రాలను జతపరచాలని సూచించారుచివరి తేదీ వరకు వేచి చూకుండా, అర్హులైన వారు వెంటనే తమ వివరాలను సరిచూసుకుని నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు.పట్టభద్రులైన మిత్రులు, చుట్టుపక్కల వారు కూడా ఓటు నమోదు చేసుకునేలా ప్రతి ఒక్కరూ చొరవ చూపి అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో ఓటు హక్కు కలిగి ఉన్నప్పటికీ, ఎమ్మెల్సీ ఎన్నికల నిబంధనల ప్రకారం మళ్లీ కొత్తగా ఓటు నమోదు చేసుకోవడం తప్పనిసరి అని సంతోష్ గుర్తుచేశారు. కాబట్టి పాత ఓటర్లు సహా అర్హులైన కొత్త పట్టభద్రు లందరూ ఈ అవకాశాన్ని వినియోగించు కుని, తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఆయన మరొకసారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, పట్టభద్రులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల మాటలు హామీలకే పరిమితమా?

- **కొత్త ఆసరా పింఛన్ల కోసం దివ్యాంగుల నిరీక్షణ!**
- **అర్హులైన వికలాంగులకు వెంటనే పింఛన్లు మంజూరు చేయాలి..**
- **వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి డిమాండ్**

చౌడాపూర్, అక్టోబర్ 23 (తెలంగాణ డైలీ న్యూస్) :
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా దసరా పండుగ సందర్భంగా కొత్త ఆసరా పింఛన్లు మంజూరు చేస్తారని ఆశించిన దివ్యాంగులకు ఇప్పటికీ పింఛన్లు అందకపోవడం పట్ల 'భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి' తీవ్ర విచారం వ్యక్తం చేసింది. ?సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు పోతురాజు సుధీర్ ఆదేశాల మేరకు చౌడాపూర్ మండల వికలాంగుల సంఘం అధ్యక్షురాలు కొత్తపల్లి జోగు వెంకటమ్మ, ఉపాధ్యక్షుడు మల్కాపూర్ కర్రె వెంకటేష్ ఆధ్వర్యంలో గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చౌడాపూర్ మండల అధ్యక్షురాలు జోగు వెంకటమ్మ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా కొత్త ఆసరా పింఛన్ల కోసం వేలాదిమంది అర్హులైన దివ్యాంగులు, ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం స్పందించి వెంటనే వారికి పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వైద్య ఖర్చులు, నిత్యవసరాల కొనుగోలుకు ఇబ్బందులు పడుతున్న దివ్యాంగులకు ఈ పింఛన్ ఎంతో ఆసరాగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారి అర్జీలను త్వరగా పరిశీలించి, స్పష్టమైన కాలపరిమితితో పింఛన్లు మంజూరు చేయాలని కోరారు.



– ప్రభుత్వానికి ముఖ్యమైన డిమాండ్లు
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం దివ్యాంగుల పింఛన్‌ను వెంటనే రూ. 6,000కు పెంచి ఇవ్వాలి. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో వికలాంగులకు 4% రిజర్వేషన్ పక్కాగా అమలు చేయాలి.వికలాంగుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఒక శాఖను వెంటనే ఏర్పాటు చేయాలి. అధికారంలో వికలాంగుల భాగస్వామ్యానికి రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి. రాష్ట్రంలోని వికలాంగులందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి. ?దివ్యాంగుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా, ఇచ్చిన హామీలను నిలబెట్టుకుని అర్హులందరికీ ఆర్థిక భరోసా కల్పించాలని నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మొగులపల్లి మొగులయ్య, ఉపాధ్యక్షుడు పెంటల చెన్నయ్య, నాయకులు వీరాపూర్ నర్సింలు, కొత్తపల్లి పెంటల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి.

- కలెక్టరేట్ ముట్టడికి పిలుపు



మహబూబ్ నగర్, అక్టోబర్ 23 (తెలంగాణ డైలీ న్యూస్) :
వికలాంగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ ఇరవై ఏడున మహబూబ్ నగర్ సేకరణాధికారి కార్యాలయ ముట్టడికి పిలుపునిచ్చినట్లు వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు కోడిగంటి జైపాల్ రెడ్డి తెలిపారు. ?ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సేకరణాధి కారి కార్యాలయ ముట్టడి పిలుపు ఇవ్వగానే వివిధ జిల్లాల నుంచి అనేకమంది సంప్రదించి తాము సైతం పాల్గొంటామని, వివిధ వికలాంగుల సంఘాల నాయకులు మద్దతు తెలుపడం సంతోషకరమని పేర్కొన్నారు.

– ప్రధాన డిమాండ్లు..

వికలాంగులకు కొత్త పింఛన్లు వెంటనే మంజూరు చేయాలి.

వికలాంగుల ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి.

రవాణా సంస్థ బస్సుల్లో వికలాంగులకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలి. ?వృద్ధులు, ఒంటరి మహిళలు, వితంతువుల పింఛను రెండు వేల పదహారు రూపాయిల నుండి నాలుగు వేల రూపాయిలకు పెంచి ఇవ్వాలి. ?వికలాంగుల పింఛను నాలుగు వేల పదహారు రూపాయిల నుండి ఆరు వేల రూపాయిలకు పెంచాలి. ?వికలాంగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. అక్టోబర్ ఇరవై ఏడున ఉదయం పది గంటలకు మహబూబ్ నగర్ సేకరణాధికారి కార్యాలయ ముట్టడి కార్యక్రమం వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు.?ఈ కార్యక్రమానికి జిల్లాలోని వికలాంగులు, ఒంటరి మహిళలు, వృద్ధులు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. అదేవిధంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, గ్రామ సర్పంచులు సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ నెల 25న పద్మశాలి ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం

- హనుమకొండలో గోడపత్రిక ఆవిష్కరణ
- పోపా జిల్లా అధ్యక్షుడు గుండు కామేశ్వర్



హనుమకొండ, అక్టోబర్ 22: ఉమ్మడి వరంగల్ జిల్లా పద్మశాలి ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవాన్ని ఈ నెల 25న ఉదయం 10 గంటల నుంచి వరంగల్ శివనగర్‌లోని పద్మశాలి కల్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు పోపా జిల్లా అధ్యక్షుడు గుండు కామేశ్వర్ తెలిపారు. గురువారం హనుమకొండలోని పోపా కార్యాలయంలో ప్రతిభా పురస్కారాల కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన పద్మశాలి సామాజికవర్గ ప్రముఖులకు పురస్కారాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి, రాష్ట్ర అధ్యక్షుడు కమ్మర్ల మురళి, పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్, తెలుగు అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, పోపా రాష్ట్ర అధ్యక్షుడు శామంతుల శ్రీనివాస్, కూడా చైర్మన్ గుండు సుధారాణి, ప్రభాకర్ రావు తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. పద్మశాలి సామాజికవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గుండు కామేశ్వర్ కోరారు.ం

ఘనంగా ఎస్ఆర్ శంకరన్ జయంతి, స్పేరోస్ డే వేడుకలు

పరిగి, అక్టోబర్ 23 (తెలంగాణ డైలీ న్యూస్) :
వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో స్పేరోస్ నెట్వర్క్ ఆధ్వర్యంలో స్పేరోస్ డే ఎస్ఆర్ శంకరన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్పేరోస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్నాపూర్ శ్రీనివాస్ స్పేరోస్ జెండాను ఆవిష్కరించిన అనంతరం స్పేరోస్ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పరిగి మండల విద్యాధికారి అంజయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతిగారి సురేందర్ మాట్లాడుతూ. బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందాలని, పేద విద్యార్థులకు విద్యను అందించాలనే ముఖ్య ఉద్దేశంతో ఎస్ ఆర్ శంకరన్ అనేక సంక్షేమ వసతి గృహాలను, గిరిజన, బలహీనవర్గాల రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రారంభించారని తెలిపారు. తన ఐఏఎస్ ఉన్నత పదవిని కేవలం పేదల అభివృద్ధి కోసమే ఉపయోగించారని కొనియాడారు. దేవినేనిగూడ వెంకటయ్య మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదలకు భూమిని పంచిన ఘనత ఎస్ఆర్ శంకరన్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. ఆయన బ్రాహ్మణ వర్గానికి చెందిన వ్యక్తి అయినప్పటికీ, దేశంలోని బీద, బడుగు, బలహీన వర్గాలు మరియు అగ్రవర్ణాల్లోని పేదలకు విద్యను అందించేందుకు కృషి చేసిన ఆదర్శప్రాయుడైన ఐఏఎస్ అధికారి అని కొనియాడారు. శంకరన్ స్ఫూర్తితో మాజీ ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పేరోస్ నెట్వర్క్‌ను స్థాపించారని తెలిపారు. అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం, ఆత్మగౌరవంతో జీవించడమే ఈ నెట్వర్క్ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఆయన గురుకులాల కార్యదర్శిగా ఉన్నప్పుడు ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలిపారని చెప్పారు.?స్పేరోస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్నాపూర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, సమాజంలోని రుగ్మతలను తొలగిస్తూ ఆత్మనూన్యతా భావం లేకుండా జ్ఞాన సమపార్జన కోసమే ఈ నెట్వర్క్ పనిచేస్తుందన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అడుగు జాడల్లో నడుస్తూ స్పేరోలు 10 ఆజ్ఞలు, స్పేరో గీతం, ప్రేరణ లాంటి కార్యక్రమాల ద్వారా యువతలో చైతన్యం నింపుతున్నారని తెలిపారు.బర్మత్ పల్లి గ్రామంలో గ్రామ ప్రథమ పౌరురాలు భ్రమరాంబ విశ్వనాథ్ స్పేరోస్ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు, యువత అన్ని రంగాల్లో రాణించాలని, అణగారిన వర్గాల కోసం కృషి చేసిన పెద్దలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అంజయ్య, అనంతయ్య, శ్రీశైలం, శీను, మహిపాల్ రెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బాబు, గ్రామ అధ్యక్షుడు అనిల్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ముకుంద, టిఎన్టిఎఫ్ అధ్యక్షుడు బుగ్గయ్య, జిల్లా కోశాధికారి నరేందర్, స్పోక్స్ పర్సన్ శ్రావణ్ కుమార్, ఉపా ధ్యక్షుడు మహిపాల్, జీ హెచ్ ఎం బసిరెడ్డి, బర్మత్ పల్లి గ్రామ కమిటీ అనిల్, ప్రసాద్, భీమయ్య, నర్సింలు పాల్గొన్నారు.





శంషాబాద్‌లో కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం

- ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



రంగారెడ్డి, అక్టోబర్ 22 :
మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో శంషాబాద్‌లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు చిగురింత పారిజాత నర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాలు, పార్టీ శ్రేణుల సమన్వయంపై సమావేశంలో చర్చించారు.ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్యూవీఎస్ఈ యాప్‌తో ఆన్‌లైన్ పెట్టుబడి మోసాలు.. అప్రమత్తంగా ఉండాలి

- అధిక లాభాల ఆశతో డబ్బులు పోగొట్టుకోవద్దు
- తెలంగాణలో ఇప్పటికే 56 కేసులు నమోదు
- వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత హెచ్చరిక

వరంగల్, అక్టోబర్ 22 :



ఆన్‌లైన్ పెట్టుబడుల పేరుతో జరుగుతున్న సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత హెచ్చరించారు. క్యూవీఎస్ఈ యాప్ ద్వారా పెట్టుబడి మోసాలు జరుగుతున్నట్లు కేంద్ర, రాష్ట్ర సైబర్ క్రైమ్ విభాగాలు హెచ్చరించాయని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ తరహా మోసాలకు సంబంధించి తెలంగాణలో ఇప్పటికే 56 కేసులు నమోదైనట్లు వెల్లడించారు. సైబర్ నేరగాళ్లు బాధితులతో క్యూవీఎస్ఈ యాప్ ఏపీకే ఫైల్‌ను డౌన్‌లోడ్ చేయించి, బైనాన్స్ ఎక్స్ఛేంజ్ ద్వారా నగదును క్రిప్టోకరెన్సీగా మార్చి పెట్టుబడి పెట్టాలని ప్రలోభపెడుతున్నారని తెలిపారు. కనీసం 500 యూఎస్‌డీటీ (సుమారు రూ.54 వేలు) పెట్టుబడి పెడితే ఒక శాతం లాభం వస్తుందని, ఇతరులను చేర్పిస్తే రిఫరల్ బోనస్‌లు ఇస్తామని నమ్మిస్తున్నారని వివరించారు.తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయని చెప్పే పథకాలను నమ్మవద్దని, గుర్తుతెలియని వ్యక్తులు పంపే యాప్‌లు, ఏపీకే ఫైళ్లను డౌన్‌లోడ్ చేయవద్దని సూచించారు. ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లను ఎవరితోనూ పంచుకోవద్దన్నారు. అనుమానాస్పద ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌లలో పెట్టుబడులు పెట్టవద్దని హెచ్చరించారు.సైబర్ మోసానికి గురైతే వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు కాల్ చేయాలని లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సీపీ శ్వేత సూచించారు. అప్రమత్తతతోనే సైబర్ నేరాల నుంచి రక్షణ పొందవచ్చని పేర్కొన్నారు.

ఘనంగా పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి వేడుకలు

పరిగి, అక్టోబర్ 23 (తెలంగాణ డైలీ న్యూస్) :
తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి వేడుకలను పరిగి పట్టణంలోని పండుగ సాయన్న విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ పాల్గొని పండుగ సాయన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా, దొరల దౌర్జన్యాలపై పోరాడిన తెలంగాణ తొలి యోధుడు పండుగ సాయన్న అని, ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పండుగ సాయన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ , వైస్ చైర్మన్ హనుమంతు, పరిగి మండలాధ్యక్షుడు వెంకట రాములు, పట్టణాధ్యక్షుడు రామకృష్ణా రెడ్డి, కౌన్సిలర్లు యూసుఫ్, అయబ్, ఆరిఫ్, దండు అశోక్, మిట్టకోడూరు మాణిక్యం, చిన్న నరసింహులు, ముదిరాజ్ సంఘం దోమ శ్రీనివాస్ కుడుముల యాదయ్య నాగేశ్వర్ రాజు, నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రముఖులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఖుదావంద్ పూర్ లో క్రికెట్ పండుగ.. విజేతగా కేవీపీ స్ట్రైకర్స్

- విజేతలకు బహుమతులు అందజేసిన సర్పంచ్ మోడే యాదయ్య



పరిగి, అక్టోబర్ 23 (తెలంగాణ డైలీ న్యూస్) :
వికారాబాద్ జిల్లా పరిగి మండలం ఖుదావంద్ పూర్ గ్రామంలో దసరా పండుగ సందర్భంగా నిర్వహించిన కేవీపీ దసరా ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ముగిసింది. గ్రామ సర్పంచ్ మోడే యాదయ్య ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన ఉత్సాహవంతమైన క్రీడాకారులను నాలుగు జట్లుగా విభజించి ఈ పోటీలు నిర్వహించారు. క్రీడాకారుల సాధన కోసం ప్రత్యేకంగా ప్లే గ్రౌండ్ తయారీతో పాటు టోర్నమెంట్ నిర్వహణ, విజేతలకు అందించిన ట్రోఫీలను సర్పంచ్ మోడే యాదయ్య స్వయంగా సమకూర్చారు. ?ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్న నాలుగు జట్లకు స్థానిక యువకులు జెర్సీలను స్పాన్సర్ చేశారు. కేవీపీ సూపర్ కింగ్స్ జట్టుకు కావాలి రమేష్, వై. యాదయ్య జెర్సీలు అందజేయగా, కేవీపీ స్ట్రైకర్స్ జట్టుకు ఎండీ అయ్యూబ్ స్పాన్సర్ చేశారు. అలాగే కేవీపీ వారియర్స్ జట్టుకు ఎం. వెంకటేష్, వై. శ్రీనివాస్ జెర్సీలు అందజేయగా, కేవీపీ కింగ్స్ జట్టుకు ఎండీ ఫెరోజ్ జెర్సీ స్పాన్సర్‌గా వ్యవహరించారు.?హోరాహోరీగా సాగిన ఈ టోర్నమెంట్ ఫైనల్ పోరులో కేవీపీ స్ట్రైకర్స్ జట్టు ప్రతిభ చాటి విజేతగా నిలిచింది. కేవీపీ సూపర్ కింగ్స్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. టోర్నమెంట్ ముగింపు వేడుకల్లో విజేత జట్టుకు, రన్నరప్ జట్టుకు సర్పంచ్ మోడే యాదయ్య ట్రోఫీలు, బహుమతులు అందజేశారు.

– గ్రామీణ క్రీడాకారులకు నిరంతరం ప్రోత్సాహం – సర్పంచ్

ఈ సందర్భంగా సర్పంచ్ మోడే యాదయ్య మాట్లాడుతూ.. మా ఖుదావంద్ పూర్ గ్రామంలోని యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకే ఈ దసరా ప్రీమియర్ లీగ్ నిర్వహించినట్లు తెలిపారు. పండుగ వాతావరణంలో యువతంతా కలిసి కట్టుగా ఆటల్లో పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శరీర దారాఢ్యానికి ఎంతగానో తోడ్పడతాయని, భవిష్యత్తులో కూడా గ్రామీణ క్రీడాకారులకు అన్ని విధాలా సహకారం అందిస్తామని వెల్లడించారు.

– ఐక్యతకు ప్రతీక క్రీడలు: ఉప సర్పంచ్ వై. నర్సింలు

ఉప సర్పంచ్ వై. నర్సింలు మాట్లాడుతూ గ్రామంలో యువత క్రీడల పట్ల చూపుతున్న ఆసక్తి సంతోషదాయకమని అన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తిని చాటాలని పిలుపునిచ్చారు. ఇలాంటి టోర్నమెంట్లు గ్రామంలోని యువత మధ్య ఐక్యతను, సోదరభావాన్ని మరింత పెంపొందిస్తాయని చెప్పారు.
కావాలి రమేష్, వై. యాదయ్య (కేవీపీ సూపర్ కింగ్స్ స్పాన్సర్లు) తమ జట్టు క్రీడాకారులు అద్భుత ప్రదర్శన చేసి రన్నరప్‌గా నిలవడం ఆనందంగా ఉందని, యువతను ప్రోత్సహించేందుకు జెర్సీ స్పాన్సర్ చేయడం సంతృప్తినిచ్చిందని తెలిపారు.



ఎండీ అయ్యూబ్ (కేవీపీ స్ట్రైకర్స్ స్పాన్సర్): తమ కేవీపీ స్ట్రైకర్స్ జట్టు టోర్నమెంట్ విజేతగా నిలవడం చాలా గర్వంగా ఉందని, మైదానంలో ఆటగాళ్లు చూపిన ప్రతిభ అద్భుతమని కొనియాడారు.ఎం. వెంకటేష్, వై. శ్రీనివాస్ (కేవీపీ వారియర్స్ స్పాన్సర్లు): గ్రామంలో దసరా సందర్భంగా ఇలాంటి మంచి క్రికెట్ లీగ్ జరగడం అభినందనీయమని, రాబోయే రోజుల్లో కూడా క్రీడలకు తమ వంతు సహకారం అందిస్తామని చెప్పారు.
ఎండీ ఫెరోజ్ (కేవీపీ కింగ్స్ స్పాన్సర్, గెలుపోటముల కంటే టోర్నమెంట్‌లో పాల్గొనడమే ముఖ్యమని, ఆటగాళ్లందరూ క్రీడాస్ఫూర్తితో ఆడి టోర్నమెంట్‌ను విజయవంతం చేశారని అన్నారు. ?ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, క్రీడాకారులు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని టోర్నమెంట్‌ను తిలకించారు.

'కన్నెపల్లి నుంచి నీరు ఎత్తిపోయాలి' - గోదావరి జలాల అంశంతో సర్కారుపై ఒత్తిడి పెంచే యోచనలో బీఆర్ఎస్

హైదరాబాద్ : కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి నీరు ఎత్తిపోసే విషయంలో రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని బీఆర్ఎస్ భావిస్తోంది.కాంగ్రెస్ సర్కారుపై ఒత్తిడి పెంచేలా బీఆర్?ఎస్? నేతలు వ్యూహాలు రచిస్తున్నారు. కన్నెపల్లి పంప్?హౌస్ నుంచి నీరు ఎత్తిపోసే అంశాన్ని లేవనెత్తాలని, ఈ మేరకు పార్టీ ప్రధాన ప్రజాప్రతినిధులు మేడిగడ్డను సందర్శించేందుకు వెళ్లే యోచనలో ఉన్నారు. ఇందులో భాగంగా రాజధాని ప్రాంత గులాబీ నాయకులు మేడిగడ్డకు వెళ్లాలన్న యోచనలో ఉన్నారు. అక్కడ దిగువకు వెళ్తోన్న గోదావరి జలాలను పరిశీలించి, ప్రజలకు వాస్తవాలు వివరించాలన్నది ప్రధాన ప్రతిపక్ష ప్రజాప్రతినిధుల ఆలోచన. ఎల్‌నినో కారణంగా కరవు పరిస్థితులున్న ఈ తరుణంలో కన్నెపల్లి నుంచి నీటిని ఎత్తిపోస్తే హైదరాబాద్ ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని అంటున్నారు.కన్నెపల్లి నుంచి నీరు ఎత్తిపోయాలని డిమాండ్గోదావరి జలాల ఎత్తిపోత అంశాన్ని ప్రధానంగా ప్రస్తావిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు బీఆర్?ఎస్? వ్యూహరచన చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి నీటిని ఎత్తిపోసి సుందిళ్ల, అన్నారం బ్యారేజీల మీదుగా ఎల్లంపల్లి జలాశయానికి తరలించాలని గులాబీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. గోదావరిలో నీరు దిగువకు వెళ్తున్నప్పటికీ ప్రభుత్వం ఎత్తిపోతలపై దృష్టి సారించడం లేదని విమర్శిస్తున్నారు. గతంలో బీఆర్?ఎస్? కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ నేతృత్వంలోని బృందం కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించింది.పంపుల ద్వారా నీటిని ఎత్తిపోసే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించింది. సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు సురక్షితంగా ఉన్నాయని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ (సీడబ్ల్యూపీఆర్?ఎస్?) నివేదిక ఇచ్చిందని గులాబీ నేతలు గుర్తుచేస్తున్నారు. ఈ నేపథ్యంలో నీటిని ఎత్తిపోసి ఎల్లంపల్లికి తరలిస్తే సాగునీటితోపాటు తాగునీటి అవసరాలకు కూడా ప్రయోజనం చేకూరుతుందని వాదిస్తున్నారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు, నీటి లభ్యతపై ఆందోళనలు వ్యక్తమవుతున్న ప్రస్తుత తరుణంలో భవిష్యత్తులో తాగునీటి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని బీఆర్?ఎస్? నేతలు హెచ్చరిస్తున్నారు.కాంగ్రెస్ సర్కారుపై ఒత్తిడి పెంచేలా బీఆర్?ఎస్? నేతలు వ్యూహాలు రచిస్తున్నారు. కన్నెపల్లి పంప్?హౌస్ నుంచి నీరు ఎత్తిపోసే అంశాన్ని లేవనెత్తాలని, ఈ మేరకు పార్టీ ప్రధాన ప్రజాప్రతినిధులు మేడిగడ్డను సందర్శించేందుకు వెళ్లే యోచనలో ఉన్నారు. ముఖ్యంగా సింగూరు జలాశయంలో నీటి నిల్వలు తగ్గడం, హైదరాబాద్ నగర తాగునీటి అవసరాలకు గోదావరి జలాలు కీలకం కానున్నాయని పేర్కొంటున్నారు. ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు నీటి ఎత్తిపోతపై ప్రభుత్వం స్పందించేలా ఒత్తిడి పెంచాలని నగర గులాబీ నాయకత్వం భావిస్తోంది. ఇందులో భాగంగా హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలకు చెందిన బీఆర్?ఎస్? ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు మేడిగడ్డ బ్యారేజీని సందర్శించేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.కిందకు వెళ్తున్న గోదావరి జలాల పరిశీలనరెండు, మూడు రోజుల్లోనే ఈ పర్యటన చేపట్టే అవకాశమున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అక్కడి పరిస్థితులను, దిగువకు వెళ్తున్న గోదావరి జలాలను పరిశీలించి నీటిని ఎత్తిపోస్తే కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని నేతలు యోచిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్వహణ, బ్యారేజీల భద్రత, నీటి ఎత్తిపోతపై ఇప్పటికే అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయ వాదోపవాదాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో మేడిగడ్డ పర్యటన ద్వారా తాగునీటి అంశాన్ని ముందుకు తెచ్చి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని ప్రధాన ప్రతిపక్షం భావిస్తోంది.

టీడీఆర్ సేవలకు ఆధార్‌తో గుర్తింపు నిర్ధారణకు ప్రభుత్వం అనుమతి



హైదరాబాద్, అక్టోబరు 22 : టీడీఆర్ సేవలకు ఆధార్‌తో గుర్తింపు నిర్ధారణకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఆస్తి యజమానులు, బిల్డర్లు, డెవలపర్లకు వర్తింపజేస్తున్నట్లు స్పష్టం చేసింది. రిజిస్ట్రేషన్, లాగిన్, దరఖాస్తుల ప్రక్రియలో ఆధార్ వినియోగించవచ్చని తెలిపింది. ప్రాపర్టీ డేటాబేస్‌తో ఆధార్ అనుసంధానానికి అవకాశం కల్పించింది. ఐజీఆర్, +నవీజ అధికారులకు ఆన్‌లైన్ అథెంటికేషన్ సదుపాయం కల్పించింది. నకిలీ గుర్తింపులు, మోసాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యమని రాష్ట్ర సర్కార్ పేర్కొంది. ఆధార్ అథెంటికేషన్ స్వచ్ఛందమేనని.. తప్పనిసరి కాదని స్పష్టంచేసింది. ఈ మేరకు జీవో నంబర్ - 255ను తెలంగాణ ప్రభుత్వం జారీ చేసింది.

తెలంగాణలో దసరా ధూమ్ ధామ్..



హైదరాబాద్ :దసరా పండుగ తెలంగాణ ప్రభుత్వ ఖజానాకు భారీ ఆదాయాన్ని తెచ్చిపెట్టింది. ఈసారి మద్యం అమ్మకాలు గత రికార్డుల న్నింటినీ బద్దలు కొట్టాయి. పండు గకు ముందు కేవలం నాలుగు పనిదినాల్లోనే రాష్ట్రవ్యాప్తంగా ఏకంగా రూ.755.14 కోట్ల విలువైన మద్యం అమ్ముడై, సరికొత్త రికార్డు సృష్టించింది. గతేడాది ఇదే సమయంలో నమోదైన రూ.698 కోట్ల విక్రయాలను ఈసారి అమ్మకాలు అధిగమించాయి. సాధారణమే అయినా, ఈసారి విక్రయాలు అంచనాలను మించిపోయాయి. ముఖ్యంగా పండుగకు ముందురోజైన అక్టోబర్ 19న ఒక్కరోజే రూ.303.40 కోట్ల విలువైన మద్యం అమ్ముడుపోవడం గమనార్హం. దసరా ముందు విక్రయాలను పరిశీలిస్తే, అక్టోబర్ 14న రూ.102.17 కోట్లు, 16న రూ.126.32 కోట్లు, 17న రూ.223.25 కోట్ల మద్యం అమ్ముడైంది. 15, 18 తేదీల్లో డిపోలకు సెలవు కావడంతో ఆ రెండు రోజులు మినహాయించి ఈ గణాంకాలు నమోదయ్యాయి.విక్రయాల సరళిని చూస్తే ఎప్పటిలాగే బీర్ల హవా కొనసాగింది. ఈ నాలుగు రోజుల్లో మొత్తం 10.44 లక్షల కేసుల బీర్లు అమ్ముడవగా, 6.83 లక్షల కేసుల హార్డ్ లిక్కర్ విక్రయాలు జరిగాయి. ఈ అమ్మకాలతో అక్టోబర్ 19 నాటికే ఈ నెలలో మొత్తం మద్యం విక్రయాల విలువ రూ.2,055 కోట్లకు చేరుకుంది. దసరా సీజన్ కావడంతో నెల చివరి నాటికి విక్రయాలు మరింత పెరిగే అవకాశం ఉందని ఎక్సైజ్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

వేగం మించితే వెంటనే చలానా - పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వేపై త్వరలో స్మార్ట్ ట్రాఫిక్ సిస్టమ్!

హైదరాబాద్ :హైదరాబాద్ నగరం నుంచి నేరుగా రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు అనుసంధానించే పీవీ నరసింహారావు ఎక్స్‌ప్రెస్‌వేపై అతి త్వరలో ఇంటెలిజెంట్ ట్రాఫిక్ సిస్టమ్ (ఐటీఎస్) వ్యవస్థకు హెచ్ఎండీఏ శ్రీకారం చుట్టనుంది. ఎప్పటి నుంచో ప్రతిపాదనల దశలోనే ఉన్న దీనికి తాజాగా ముందడుగు పడింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి వారం పదిరోజుల్లో టెండర్లు పిలవనున్నట్లు సమాచారం.దాదాపు 11.63 కిలోమీటర్ల పొడవు, 4 లైన్లలో ఉన్న ఈ రహదారిపై పరిమితిని మించిన వేగం కారణంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల ఈ రహదారిపై ముందు వెళ్తున్న కారును వెనుక నుంచి వస్తున్న వాహనం ఢీకొట్టడంతో దాని వెనుక వచ్చే ఆరు కార్లు వరుసగా ఢీకొన్నాయి. ఈ ఘటనకు అతివేగమే మూలకా రణం అని తెలిసింది. నెలలో చిన్నాపెద్దవి కలిపి పదికిపైగా రహదారి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ రహదారిపైకి బైకిల ప్రవేశాలకు నిషేధం ఉంది. పోలీసుల నిఘా కొరవ డటంతో పోకిరీలు తరచూ బైక్‌లపై ప్రయాణిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారుఈ నేపథ్యంలో పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే రహదారి భద్రతను మరింత పటిష్ఠం చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టనున్నారు. ఇందులో భాగంగా ఐఐటీ హైదరాబాద్ కన్సల్టెంట్‌గా వ్యవహరిస్తూ, అత్యాధునిక ఇంటెలిజెంట్ ట్రాఫిక్ సిస్టమ్ ప్రాజెక్టుకు రూపకల్పన చేయనున్నట్లు సమాచారం. మెహిదీపట్నం నుంచి ఆరాంఘర్ వరకున్న ఈ ఎక్స్‌ప్రెస్‌వేపై ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన ట్లయితే ఇట్టే గుర్తించే విధంగా 29 ఆధునిక కెమెరాలను ఏర్పాటు చేయనున్నారు. ప్రమాదాలకు ఎక్కువ ఆస్కారం ఉండే 19 ప్రాంతాల్లో పీటీజెడ్ కెమెరాలు (19) : ఇవి పీటీజడ్ (పాన్ టిల్ట్ జూమ్ సౌకర్యం)తో పనిచేస్తాయి. ట్రాఫిక్ కదలికలు ఎప్పటికప్పుడు, మరింత స్పష్టంగా లైవ్‌లో పరిశీలించేందుకు ఉపయోగపడతాయి.ఏఎన్‌పీఆర్ కెమెరాలు (10) : ఈ ఏఎన్?పీఆర్? కెమెరాలు ఆటోమెటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ సాంకేతికతతో పనిచేస్తాయి. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వాహనాలను క్షణాల్లో గుర్తించి ట్రాక్ చేస్తాయి.ప్రత్యేక డిస్‌ప్లే బోర్డులు : వాహనదారులను అప్రమత్తం చేసేందుకు ఎక్స్‌ప్రెస్‌వేపై ప్రత్యేక ప్రదర్శన బోర్డులను కూడా ఏర్పాటు చేస్తున్నారు.వీఎస్‌డీ బోర్డులు : వాహనాలకు సంబంధించిన లైవ్ స్పీడ్‌ను డిస్‌ప్లే చేస్తూ అతివేగంగా వెళ్లేవారికి హెచ్చరికగా నిలుస్తాయి.వీఎండీ బోర్డులు : అత్యవసర ట్రాఫిక్ అలర్ట్, భద్రతా సందేశాలను వాహనదారులకు చేరవేసేందుకు ఉపయోగపడతాయి. ఈ వ్యవస్థను పర్యవేక్షించేందుకు వీలుగా పిల్లర్ నంబరు 164 వద్ద ఇప్పటికే ఉన్న కంట్రోల్‌రూంకు అనుసంధానం చేయనున్నారు. ఈ వ్యవస్థ కోసం రూ.7 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నారు.వీఎస్‌డీ బోర్డులు వల్ల వాహనాల ప్రత్యక్ష వేగాన్ని (లైవ్? స్పీడ్?) చూపించడం వల్ల డ్రైవర్లు అప్రమత్తమై స్పీడ్?ను తగ్గించుకునేందుకు అవకాశం ఉంటుంది. ఫలితంగా రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని అధికారులు భావిస్తున్నారు.గుర్తించి తక్షణమే సెల్‌ఫోన్‌కు చలానాలు పంపిస్తాయి.వీఎండీ బోర్డులతో ట్రాఫిక్ రద్దీ, ప్రమాదాలు, రోడ్డు భద్రత సూచనలకు సంబంధించిన సమాచారాన్ని డ్రైవర్లకు ఎప్పటికప్పుడు చేరవేసేందుకు అవకాశం ఉంటుంది.



కేసీఆర్, రేవంత్ ఒకరినొకరు కాపాడుకుంటున్నారు

నిజామాబాద్: తెలంగాణలో రైతుల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లుగా మారిందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. ఎల్‌నినో ప్రభావం ఉంటుందని తెలిసినా కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడంలో విఫలమైందని ఆరోపించారు. రైతులకు ఎకరానికి రూ.50 వేల పరిహారం ప్రకటించిన తర్వాతే క్రాప్ హాలిడే గురించి నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.నిజామాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వంపై ఎంపీ ధర్మపురి అరవింద్ పలు విమర్శలు చేశారు. సాగునీటి ప్రాజెక్టుల డిజైన్ల మార్పుల వెనుక భారీ అవినీతి ఉందని ఆయన ఆరోపించారు. కేసీఆర్, రేవంత్ రెడ్డి ఒకరినొకరు కాపాడుకుంటున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు భవిష్యత్తులో కలవడం ఖాయమని అరవింద్ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేత కేటీఆర్ రాజకీయ భవిష్యత్తుపైనా ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ గడ్డం పెంచుకున్నంత మాత్రాన ముఖ్యమంత్రి కాలేరని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి వ్యవహారంపై



కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్‌గా ఉందని వ్యాఖ్యానించారు.ఈ సందర్భంగా 2029 ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను రాజకీయంగా గల్లంతు చేస్తామని ధర్మపురి అరవింద్ ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ సునామీ సృష్టిస్తుందని అన్నారు. ఏ పార్టీతోనూ పొత్తు ఉండదని ఆయన స్పష్టం చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై కార్యాచరణ చేపడతామని పేర్కొన్నారు. ముఖ్యంగా పసుపు రైతులకు క్వింటాల్‌కు రూ.50 వేల ధర లభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇందుకు సంబంధించిన కార్యాచరణ అమలు చేస్తామని తెలిపారు. అవసరమైతే ఈ హామీపై బాండ్ పేపర్ రాసి ఇస్తానని అన్నారు.మరోవైపు, తెలంగాణలో రైల్వే బ్రిడ్జిల నిర్మాణాలు నిలిచిపోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే కారణమని అరవింద్ ఆరోపించారు. నిజామాబాద్‌లోని మాధవనగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణం విషయంలో త్వరలో ఆందోళన చేపడతామని ప్రకటించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు. రైతుల సమస్యలు, సాగునీటి ప్రాజెక్టులు, పసుపు ధరలు, మాధవనగర్ ఆర్వోబీ అంశాలపై ఎంపీ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి.

హైదరాబాద్‌లో ఆపరేషన్ 'కవచ్'.. పోలీసుల విస్తృత తనిఖీలు

హైదరాబాద్:



భాగ్యనగరంలో ఆపరేషన్ 'కవచ్' ఉత్కంఠ రేపుతోంది. పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ఆదేశాల మేరకు నగరంలో భారీ భద్రతా ఆపరేషన్‌ను చేపట్టారు. హైదరాబాద్ వ్యాప్తంగా పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ప్రజల భద్రతే ధ్యేయంగా హైదరాబాద్ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అన్ని జోన్ల డీసీపీలు, పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో ఆపరేషన్ కవచ్ కొనసాగుతోంది. నగరంలోని ప్రతి ప్రధాన కూడలి వద్ద పోలీసు సిబ్బంది భారీగా మోహరించారు. అనుమానాస్పదంగా కనిపిస్తున్న వ్యక్తులను, వాహనాలను తనిఖీలు చేస్తున్నారు.పత్రాలు లేని, సరికాని నంబర్ ప్లేట్లు ఉన్న వందలాది వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కొద్ది రోజులుగా నగరంలో చోటుచేసుకున్న వరుస హత్యలు, నేరాల నేపథ్యంలో పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. నేరాల కట్టడి, రౌడీషీటర్ల కదలికలపై నిఘా పెట్టారు. ఈ క్రమంలో ఆపరేషన్ కవచ్ చేపట్టారు. ప్రజల భద్రత కోసమే ప్రత్యేకంగా ఈ తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

తెలుగు రాష్ట్రాలకు మళ్లీ వర్షాలు.. బంగాళాఖాతంలో కొత్త అల్పపీడనం



హైదరాబాద్:తెలుగు రాష్ట్రాల ప్రజలకు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ముఖ్యమైన హెచ్చరిక జారీ చేసింది. బంగాళాఖాతంలో అక్టోబర్ 23న (శుక్రవారం) మరో అల్పపీ డనం ఏర్పడే అవకాశం ఉందని, దీని ప్రభావ ంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మళ్లీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ మేరకు రెండు రాష్ట్రాలకు వాతావరణ శాఖ సూచనలు జారీ చేసింది.థాయ్‌లాండ్ గల్ఫ్, దాని పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన ఆవర్తనానికి అనుబంధంగా ఈ వ్యవస్థ బలపడుతోంది. ఇది ఉత్తర అండమాన్ సముద్రం వైపు కదిలి, ఆ తర్వాత పశ్చిమ-వాయవ్య దిశగా ప్రయాణించనుంది. దీని గమనం, తీవ్రతను బట్టి రెండు రాష్ట్రాలపై వాతావరణ ప్రభావం ఆధారపడి ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో వర్ష హెచ్చరికఆంధ్రప్రదేశ్‌పై ఈ అల్పపీడన ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. నేడు, రేపు (22, 23వ తేదీల్లో) కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు బలమైన ఈదురుగాలులు వీస్తాయని ఐఎండీ అమరావతి కేంద్రం వెల్లడించింది. ముఖ్యంగా ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులు పడే ప్రమాదం ఉందని హెచ్చరించింది. నుంచి మోస్తరు వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. అల్పపీడనం బలపడే కొద్దీ ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. వర్షాల సమయంలో ప్రజలు చెట్ల కింద నిలబడటం వంటివి చేయరాదని, ప్రయాణాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రైతులు కోత కోసిన పంటలను కాపాడుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఎప్పటికప్పుడు స్థానిక వాతావరణ సమాచారాన్ని అనుసరించాలని అధికారులు కోరుతున్నారు.

హైదరాబాద్‌కు తిరుగుముఖం పట్టిన జనం నగరంలో ఫుల్ ట్రాఫిక్ జామ్

హైదరాబాద్: దసరా పండుగ ముగించుకొని సొంతూళ్ల నుంచి హైదరాబాద్ వస్తున్న ప్రయా ణీకులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఒకవైపు పండుగ సెలవుల తర్వాత జిల్లాల నుంచి లక్షలాది మంది ప్రజలు నగరానికి తిరిగి వస్తుండటం, మరోవైపు నగరంలో దుర్గామాత విగ్రహాల నిమజ్జన వేడుకలు జరుగుతుం డటంతో హైదరాబాద్ వ్యాప్తంగా భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాలకు విగ్రహాలు భారీగా తరలిరావడంతో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. దీంతో ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు చేరుకోలేక ట్రాఫిక్?లో తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఉదయం 4 గంటల నుంచి 7 గంటల వరకు హైదరాబాద్‌లోని కీలక రహదారులన్నీ వాహనాలతో నిండిపోయాయి. ముఖ్యంగా ఎల్బీనగర్? నుంచి దిల్?సుఖ్?నగర్ వెళ్లే మార్గంలో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్



ఏర్పడింది. దీన్ని నియంత్రించేందుకు విజయవాడ, నల్గొండ, ఖమ్మం జిల్లాల నుంచి వస్తున్న ఆర్టీసీ, ప్రైవేట్ బస్సులకు ఎంజీబీఎస్ వైపు వెళ్లొద్దని పోలీసులు సూచిస్తున్నారు. దిల్?సుఖ్‌నగర్‌లోనే దిగిపోవాలని ప్రయాణీకులకు స్పష్టం చేస్తున్నారు. అలాగే కూకట్‌పల్లి, మియాపూర్, పటాన్‌చెరు వైపు వెళ్లే బస్సులను మళ్లిస్తున్నారు. కూకట్‌పల్లి వైపు వెళ్లే వాహనాలను ఉప్పల్, జేబీఎస్ మీదుగా వెళ్లాలని చెబుతున్నారు.వాహనాల రద్దీ విపరీతంగా పెరగడంతో పరిస్థితిని అదుపు చేయడానికి కొన్ని చోట్ల ట్రాఫిక్ ఆంక్షలను ఎత్తివేసినట్లు పోలీసులు తెలిపారు. జిల్లా బస్సుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసేందుకు ట్రాఫిక్ పోలీసులు క్షేత్రస్థాయిలో శ్రమిస్తున్నారు. అయినప్పటికీ దసరా సెలవుల ముగుంచుకొని నగరానికి వస్తున్న లక్షలాది మంది ప్రజలు ఒక్కసారిగా రోడ్లపైకి రావడంతో ట్రాఫిక్ గందరగోళం తప్పడం లేదు. దీంతో సొంత ఊర్లలో పండుగను సంతోషంగా నిర్వహించుకొని, తిరిగి నగరంలో అడుగుపెట్టిన సామాన్యుడికి ఈ ట్రాఫిక్ కష్టాలు పెద్ద పరీక్షగా మారాయి. తీవ్రంగా రద్దీ నెలకొన్న ఆయా మార్గాల్లో ప్రయాణించే వారు ప్రత్యామ్నాయ దారులను చూసుకోవాలని పోలీసులు కోరుతున్నారు.

వైభవ్ సూర్యవంశీకి టీమిండియా తలుపులు మూసుకుపోయాయా



భారత టీ20 జట్టు యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి సంబంధించి కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలో ప్రారంభం కానున్న న్యూజిలాండ్ ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు ముందు మీడియాతో మాట్లాడిన శ్రేయస్ ఈ యువ బ్యాటర్ నేరుగా తుది జట్టులోకి రావడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. ప్రస్తుతం జట్టులో అభిషేక్ శర్మ, సంజు శాంసన్ వంటి స్టార్ ఓపెనర్లు అగ్రస్థానంలో నిలకడగా రాణిస్తూ భారీగా పరుగులు సాధిస్తున్నారు. అంతేకాకుండా ఇటీవల కాలంలో ప్రపంచకప్ విజయాల్లోనూ వీరు కీలక పాత్ర పోషించడంతో వెంటనే ఓపెనింగ్ జోడీని మార్చడం కుదరదని ఆయన తేల్చిచెప్పారు.అవగాహన కోసమే జట్టులో ఎంపికఅయితే వైభవ్ సూర్యవంశీ జట్టులో ఉండటం చాలా ముఖ్యమని, డ్రెస్సింగ్ రూమ్‌లో అతని ఉనికి సానుకూల వాతావరణాన్ని ఇస్తుందని శ్రేయస్ అభిప్రాయపడ్డారు. ఈ పర్యటన ద్వారా ఆ కుర్రాడికి విదేశీ పిచ్‌లు, అక్కడి కఠినమైన వాతావరణ పరిస్థితులపై పూర్తి అవగాహన వస్తుందని పేర్కొన్నారు. “ఇక్కడ ఎలా ఆడాలో నేర్చుకుంటే భవిష్యత్తులో అతను మరింత మెరుగ్గా సన్నద్ధం కావడానికి ఈ అనుభవం ఎంతగానో ఉపయోగపడుతుంది” అని శ్రేయస్ వివరించారు. రాబోయే కాలంలో సరైన సమయం వచ్చినప్పుడు వైభవ్‌కు తగిన అవకాశాలు లభిస్తాయని ఆయన భరోసా ఇచ్చారు.న్యూజిలాండ్ పిచ్‌లపై సవాళ్లుభారత జట్టు సాధారణంగా స్వదేశంలో ఫ్లాట్ పిచ్‌లపై ఆడేందుకు అలవాటు పడిందని, అయితే న్యూజిలాండ్‌లో పేస్ బౌలింగ్‌కు అనుకూలించే పిచ్‌లు, చలి వాతావరణం ఉంటాయని శ్రేయస్ గుర్తుచేశారు. కివీస్ గడ్డపై వారి సొంత మైదానాల్లో ఆడటం ఎప్పుడూ సవాలుతో కూడుకున్నదే అయినప్పటికీ, తమ జట్టు త్వరగా పరిస్థితులకువారి సొంత మైదానాల్లో ఆడటం ఎప్పుడూ అలవాటు పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇంగ్లాండ్ టూర్‌లోనూ తాము అడాప్ట్ అయిన వైనాన్ని ఆయన ఉదాహరణగా చెప్పారు.బ్యాటింగ్ ఆర్డర్‌లో ఫ్లెక్సిబిలిటీజట్టులో బ్యాటింగ్ స్థానాల మార్పు గురించి మాట్లాడుతూ.. మ్యాచ్ పరిస్థితులకు తగ్గట్టుగా ఎవరైనా ఏ నంబర్‌లోనైనా బ్యాటింగ్ చేయడానికి సిద్ధంగా ఉండాలని శ్రేయస్ స్పష్టం చేశారు. ఇషాన్ కిషన్ వంటి ఆటగాళ్లు మూడో స్థానంలో అద్భుతంగా రాణిస్తున్నందున తాను అనవసరంగా పైకి రావాలని ప్రయత్నించనని చెప్పారు. జట్టులో అద్భుతమైన బెంచ్ బలం ఉండటం వల్ల ఆటగాళ్ల మధ్య ఆరోగ్యకరమైన పోటీ నెలకొందని, ఇది జట్టు విజయాలకు మరింత దోహదపడుతుందని కెప్టెన్ ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ-ముద్ర సంస్థలో భద్రతా లోపాలపై మరో అప్డేట్.. అసలు ఏం జరిగింది..?



ఈ-ముద్ర సంస్థకు చెందిన పబ్లిక్ కీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వ్యవస్థలో భద్రతాపరమైన ఘటనలు చోటుచేసుకున్నట్లు వస్తున్న వార్తలు కలకలం రేపుతున్నాయి. సోషల్ మీడియాలో దీనిపై పెద్ద చర్చనే జరుగుతోంది. ఈ క్రమంలో ఈ ఘటనపై మరో అప్డేట్ వచ్చింది. ఈ-ముద్ర సంస్థలోని భద్రతా లోపాలు చోటుచేసుకున్నట్లు వస్తున్న వార్తలపై కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ తీవ్రంగా స్పందించి. దీనిపై దర్యాప్తు చేపట్టేందుకు ఒక ప్రత్యేక టీమ్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు స్పష్టత చేసింది. ఈ ఘటనకు సంబంధించి సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు ఆందోళన రేకెత్తిస్తున్నాయి. ఈ సంస్థ ప్రధానంగా డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్లు, మాఅస్త్రఅ సేవలు అందిస్తోంది. కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖపరిధిలోని కంట్రోలర్ ఆఫ్ సర్టిఫైయింగ్ అథారిటీస్ (జజూా) ఆధ్వర్యంలో ఈ సేవలను ఆ సంస్థ నిఅందిస్తో ంది.ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ వెబ్ బ్రౌజర్లు, ఆపరేటింగ్ సిస్టమ్‌లకు డిజిటల్ సర్టిఫికెట్లను కూడా ఈ-ముద్ర సంస్థ జారీ చేస్తోంది. వెబ్‌సై ట్లతో పాటు సాఫ్ట్‌వేర్, ఆన్‌లైన్ సమాచారానికి భద్రతను అందించడంలో ఈ సర్టిఫికెట్లు కీలక పాత్ర పోషిస్తాయి. ఈ సంస్థ అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గట్లు స్వతంత్ర ఆడిట్‌లు నిర్వహించే సేవలు కూడా ప్రధానంగా అందిస్తోంది. అయితే స్వతంత్ర ఆడిట్లు నిర్వహించే విభాగంలో భద్రతా లోపలు బయటపడ్డాయని వార్తలు వస్తున్నాయి. దీనితో కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖకు అందించే సేవలతో సంబంధం లేదని అంటున్నారు. దీని ప్రభావంతో భారత్‌లోని వెబ్ సైట్లు, అప్లికేషన్లపై ఉండదని చెబుతోంది. ఈ భద్రతా లోపాలను నివారించేందుకు కేంద్రం మంత్రిత్వశాఖతో కలిసి ఈ-ముద్ర పనిచేస్తోంది. భద్రతా లోపాలను నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కసరత్తు చేస్తున్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం దర్యాప్తుకు ఆదేశించగా.. దర్యాప్తు పూర్తయిన తర్వాత మరిన్ని వివరాలను బయటకు రానన్నాయి.

అసలు వివాదం ఏంటి..?ఈ-ముద్ర అనేది భారత్‌కు చెందిన ఒక ప్రముఖ సైబర్ సెక్యూరిటీ కంపెనీ. వెబ్ సైట్లు, ఆన్‌లైన్ సేవలకు డిజిటల్ సర్టిఫికేట్లను ఇది జారీ చేస్తోంది. అలాగే డిజిటల్ గుర్తింపు, అథెంటికేషన్‌కు సంబంధించిన సేవలు అందిస్తోంది. ఈ సర్టిఫికేట్లు వెబ్‌సైట్లకు

ఒకే ఈవెంట్‌లో మూడు పతకాలు.. పారా ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్ల హవా



జపాన్‌లో జరుగుతున్న 2026 పారా ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్లు అద్భుత ప్రదర్శన చేస్తున్నారు. మూడో రోజు కూడా పతకాల వేట కొనసాగిస్తూ భారత్ తన ఖాతాలో 47 పతకాలు వేసుకుంది. ఇందులో 12 స్వర్ణాలు, 17 రజతాలు, 18 కాంస్యాలు ఉన్నాయి. దీంతో పతకాల పట్టికలో ఐదో స్థానానికి చేరుకుంది. ముఖ్యంగా అథ్లెటిక్స్ విభాగంలో భారత క్రీడాకారులు వరుస విజయాలతో ఆకట్టుకుంటున్నారు. ఒకే ఈవెంట్‌లో మూడు పతకాలు సాధించడం, హైజంప్‌లో గేమ్స్ రికార్డు నెలకొల్పడం ప్రత్యేకతగా నిలిచాయి. 2.05 మీటర్ల జంప్‌తో ప్రవీణ్ కుమార్‌కు స్వర్ణంపురుషుల హైజంప్ ఽ64 విభాగంలో భారత అథ్లెట్ ప్రవీణ్ కుమార్ 2.05 మీటర్ల ఎత్తు దూకి గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ ప్రదర్శనతో పారా ఆసియా క్రీడల రికార్డును కూడా తిరగరాశాడు. ఇదే విభాగంలో భారత్‌కు చెందిన బంటి 1.92 మీటర్లు దూకి సిల్వర్ మెడల్ గెలుచుకున్నాడు. దీంతో ఒకే ఈవెంట్‌లో భారత్‌కు స్వర్ణం, రజతం రెండూ దక్కాయి. మరోవైపు పురుషుల షాట్‌పుట్ ఖీ46 విభాగంలో సచిన్ ఖిలారీ 15.87 మీటర్ల దూరం గుండు విసిరి స్వర్ణం సాధించాడు. మహ్మద్ యాసిర్ 15.06 మీటర్లతో రజతం, ప్రవీణ్ 14.94 మీటర్లతో కాంస్యం గెలుచుకున్నారు. ఈ విభాగంలోని మూడు పతకాలూ భారత అథ్లెట్లకే దక్కడం విశేషం.ఆయుష్ వర్మకు స్వర్ణంపురుషుల షాట్‌పుట్ ఖీ53 ఫైనల్లో ఆయుష్ వర్మ 8.16 మీటర్ల దూరం గుండు విసిరి బంగారు పతకం అందుకున్నాడు. ఇదే పోటీల్లో అతడికి ఇది రెండో పతకం. అంతకుముందు జావెలిన్ త్రో ఖీ53/54 విభాగంలో కాంస్యం సాధించాడు. మహిళల షాట్‌పుట్ ఖీ34 విభాగంలో భారత అథ్లెట్ భాగ్యశ్రీ జాదవ్ 8.19 మీటర్ల దూరం గుండు విసిరి రజతం గెలుచుకుంది. పురుషుల 100 మీటర్ల ఽ35 పరుగులో అనుభవ్ చౌదరి 12.72 సెకన్లలో లక్ష్యాన్ని చేరి కాంస్య పతకం సాధించాడు. ఈ ప్రదర్శన అతడి వ్యక్తిగత అత్యుత్తమ సమయంగా కూడా నిలిచింది.ఆర్చరీలో శీతల్ దేవి, పాయల్

కేంద్ర ప్రభుత్వం సూపర్ స్కీమ్.. ప్రతీ నెలా మీ అకౌంట్లోకి డబ్బులు.. 5 ఏళ్ల పాటు మాత్రమే..



పోస్ట్ ఆఫీస్‌లో అనేక పొదపు పథకాలు అనేవి ఉన్నాయి. వీటిల్లో దేశవ్యాప్తంగా కోట్లాది మంది పొదుపు చేసుకుంటున్నారు. తక్కువ ఆదాయంతో ఎక్కువ పెట్టుబడి వీటిల్లో సంపాదించవచ్చు. కేంద్ర ప్రభుత్వ మీ డబ్బులకు గ్యారెంటీ కూడా అందిస్తోంది. దీని వల్ల మీ నగదుకు పూర్తిగా భద్రత లభిస్తుంది. బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్ల కంటే వీటిల్లో ఎక్కువ వడ్డీ లభిస్తుంది. దీంతో ఎలాంటి రిస్క్ లేని ఆదాయం కావాలనుకునేవారు పోస్టాఫీసు స్కీముల్లో పెట్టబడులు పెడుతూ ఉంటారు. గ్రామస్థాయి వరకు పోస్టాఫీస్ సేవలు అందుబాటులో ఉన్నాయి. దీంతో సమీపంలోని పోస్టాఫీస్‌కు వెళ్లి సులువుగా మీరు పెట్టుబడులు పెట్టవచ్చు. అయితే పోస్టాఫీసులో అందుబాటులో ఉన్న పథకాల్లో బాగా పాపులర్ అయిన స్కీమ్ ఉన్నాయి. అందులో ఒకటి పోస్టాఫీస్ మంత్లీ ఇన్కమ్ స్కీమ్ (గ్రావీఽూా) ఒకటి. కేంద్ర ప్రభుత్వ మద్దతుతో నడిచే ఒక ప్రముఖ పొదుపు పథకం ఇది. ఇందులో ఇన్వెస్ట్ చేస్తే స్థిరమైన నెలవారీ వడ్డీ ఆదాయం పొందవచ్చు. ఈ స్కీమ్ ప్రయోజనాలు ఏంటో చూద్దాం.ప్రతీ నెలా ఆదాయం..ఈ పథకం స్పెషాలిటీ ఏంటంటే.. ప్రతీ నెలా మీరు ఆదాయం పొందవచ్చు. మీరు జమ చేసిన డబ్బులపై ప్రతీ నెలా వడ్డీ జమ అవుతూ ఉంటుంది. ఉదాహరణకు మీరు ఒకేసారి రూ.15 లక్షల పెట్టుబడి పెడితే ప్రతి నెలా రూ.9,250 వరకు వడ్డీని సంపాదించవచ్చు. స్థిరమైన, సురక్షితమైన ఆదాయ వనరును కోరుకునే వారికి ఇది సురక్షితమైన స్కీమ్ అని చెప్పవచ్చు. చిన్న మొత్తాల పొదుపుతో కూడా నెలవారీ ఆదాయాన్ని పొందడానికి ఇది సహాయపడుతుంది. పోస్ట్ ఆఫీసుల్లో మాత్రమే ఈ పథకం అందుబాటులో ఉంటుంది. మధ్యతరగతి, సీనియర్ సిటిజన్లు, రిటైర్ అయిన ఉద్యోగులకు ఇది ఎంతో ప్రయోజనకరమైనదిగా చెప్పవచ్చు. ఈ పథకంలో కనీసం రూ1,000తో పెట్టుబడి ప్రారంభించవచ్చు. మీ ఆర్థిక స్తోమతను బట్టి రూ.15 లక్షల వరకు జమ చేసుకోవచ్చు. ప్రస్తుతం పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ వార్షిక వడ్డీ రేటు 7.4 ఐదేళ్ల కాలానికి ప్రతి నెలా వడ్డీ మీ బ్యాంక్ అకౌంట్ల జమ అవుతూ ఉంటుంది. మీ ఆర్థిక అవసరాలను తీర్చడంలో ఈ నగదు సహాయపడతాయి.ప్రతీ నెలా మీ అకౌంట్లోకి నేరుగా వడ్డీ..ఉదాహరణకు మీరు జాయింట్ ఖాతా తెరిచి గరిష్ట పరిమితి అయిన రూ.15 లక్షలు డిపాజిట్ చేస్తే మీకు ఏడాదికి రూ.1,11,000 వడ్డీ లభిస్తుంది. అంటే ప్రతి నెలా మీ ఖాతాలోకి రూ.9,250 నేరుగా క్రెడిట్ శాతంగా ఉంది. ఒకేసారి పెట్టుబడి పెడితే ఐదేళ్ల కాలానికి ప్రతి నెలా వడ్డీ మీ బ్యాంక్ అకౌంట్ల జమ అవుతూ ఉంటుంది. మీ ఆర్థిక అవసరాలను తీర్చడంలో ఈ నగదు సహాయపడతాయి.ప్రతీ నెలా మీ అకౌంట్లోకి నేరుగా వడ్డీ..ఉదాహరణకు మీరు జాయింట్ ఖాతా తెరిచి గరిష్ట పరిమితి అయిన రూ.15 లక్షలు డిపాజిట్ చేస్తే మీకు ఏడాదికి రూ.1,11,000 వడ్డీ లభిస్తుంది. అంటే ప్రతి నెలా మీ ఖాతాలోకి రూ.9,250 నేరుగా క్రెడిట్ అవుతున్నట్లు లెక్క. ఒకవేళ మీరు రూ.5 లక్షలు జమ చేస్తే నెలకు దాదాపు రూ.3,083 వడ్డీ అందుతాయి. సింగిల్ ఖాతాలో రూ. 9 లక్షలు డిపాజిట్ చేస్తే.. నెలకు రూ.5,550 వడ్డీ రూపంలో అందుతాయి. అయితే డిపాజిట్ చేసే అసలు మొత్తానికి ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 80జ కింద ఎలాంటి పన్ను మినహాయింపు ఉండదు. ప్రతి నెలా వచ్చే వడ్డీని పూర్తిగా పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయంగా పరిగణిస్తారని చెప్పవచ్చు.

2031 వరకు కొత్త టోర్నీ లేనట్టే.. ఐసీసీకి షాకిచ్చిన బీసీసీఐ..?



క్రికెట్ క్యాలెండర్‌లో ఇప్పటికే ఉన్న అంతర్జాతీయ టోర్నమెం ట్లతో షెడ్యూల్ నిండిపోయింది. ఈ పరిస్థితుల్లో కొత్త పోటీలకు అవకాశం లేదని భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ స్పష్టం చేసినట్టు సమాచారం. దుబాయ్ లో జరిగిన ఐసీసీ క్రికెట్ ఆపరే షన్స్ వర్క్‌షాప్‌లో ఈ అంశంపై నెలల పాటు చర్చలు జరిగినా, కొత్త టోర్నమెంట్ ప్రతిపాదన లేకుండానే సమావేశం ముగి సింది. అంతర్జాతీయ క్రికెట్‌లో ఆదాయాన్ని పెంచే మార్గాలపై ఐసీసీకి మెకిన్సే అండ్ కంపెనీ వ్యూహాత్మక నివేదిక ఇచ్చినట్టు తెలుస్తోంది. అందులో భాగంగా టీ20 ఫ్రాంచైజీ జట్లతో వరల్డ్ క్లబ్ ఛాంపియన్‌షిప్ నిర్వహించడం, ఖాళీగా ఉన్న షెడ్యూల్ విండోల్లో నాలుగు దేశాల టీ20 టోర్నమెంట్లు ఏర్పాటు చేయడం వంటి ఆలోచనలు పరిశీలనకు వచ్చాయి.ఈ ప్రతిపాదనలకు మూడు ప్రధాన క్రికెట్ బోర్డులు అభ్యంతరం వ్యక్తం చేసినట్టు సమాచారం. ఆటగాళ్ల బిజీ షెడ్యూల్‌లో కొత్త టోర్నీలకు స్థలం లేదని అవి స్పష్టం చేశాయి. కొత్త పోటీని చేర్చాలంటే వన్డే ప్రపంచకప్, టీ20 ప్రపంచకప్ లేదా చాంపియన్స్ ట్రోఫీ వంటి ప్రస్తుత ప్రధాన టోర్నమెంట్లలో ఏదో ఒకదాన్ని తగ్గించాల్సి ఉంటుందని పేర్కొన్నాయి. అలాంటి మార్పు సాధ్యం కాదన్న అభిప్రాయం వ్యక్తమైంది.ఇక ఫ్యూచర్ టూర్స్ ప్రోగ్రామ్‌లో వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ (ఔజ)కు సంబంధించి మార్పు వచ్చే అవకాశం ఉంది. వచ్చే ఏడాది నుంచి డబ్ల్యూటీసీని 9 జట్లతో ఉన్న ప్రస్తుత ఫార్మాట్ నుంచి 12 జట్లకు పెంచే ఆలోచన ఉన్నట్టు సమాచారం. ఆఫ్ఘనిస్థాన్, ఐర్లాండ్, జింబాబ్వేలను కూడా టెస్ట్ చాంపియన్‌షిప్ సైకిల్‌లో చేర్చే అవకాశం ఉంది. దీనిపై ఐసీసీ ఇంకా అధికారిక ప్రణాళికను సభ్య బోర్డులకు పంపలేదు.2031 వరకు భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ తమ ద్వైపాక్షిక షెడ్యూళ్లను ఖరారు చేసుకున్నట్టు నివేదిక పేర్కొంది. 2027 ఇంగ్లిష్ సమ్మర్‌లో తదుపరి డబ్ల్యూటీసీ యాషెస్‌తో ప్రారంభం కానుంది. 2028 ఆరంభంలో

మహిళలకు అదిరిపోయే గుడ్‌న్యూస్.. భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు



బంగారం, వెండి ధరలు తగ్గుముఖం పట్టాయి. రికార్డు స్థాయిలో ధరలు దిగి రావడంతో కొనుగోలుదారులకు భారీ ఊరటనిచ్చాయనే చెప్పాలి. తాజాగా అక్టోబర్ 22న 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,46,070 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 1,33,890 వద్ద ట్రేడవుతోంది. అదే వెండి ధర కిలోకు రూ.2,29,900 వద్ద కొనసాగుతోంది.

బుధవారం ఫ్యూచర్స్ ట్రేడ్‌లో 10 గ్రాముల బంగారం ధర రూ. 509 మేర తగ్గి రూ. 1,46,010కి చేరింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (వీజశ)లో, డిసెంబర్ డెలివరీ బంగారం ధర 10 గ్రాములకు రూ. 509 (అంటే 0.35 శాతం) తగ్గి రూ. 1,46,010 వద్ద ట్రేడ్ అవుతోంది. మరోవైపు, ఫ్యూచర్స్ ట్రేడ్‌లో కిలో వెండి ధరలు రూ. 2,124 మేర తగ్గి రూ. 2,09,361కి చేరాయి.

ప్రధాన నగరాల్లో ధరల వివరాలు: హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,46,070 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,33,890 ఉందివిజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,46,070 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,33,890 ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,46,220 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,34,040 ఉంది.ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,46,070 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,33,890 ఉంది.బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,46,070 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,33,890 ఉంది.కోల్‌కతాలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,46,070 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,33,890 ఉంది.అమెరికన్ డాలర్ బలపడటం కూడా బంగారానికి ఒక సవాలుగా నిలుస్తుంది. డాలర్ బలపడటం వల్ల, ఇతర కరెన్సీలలో బంగారం కొనుగోలు చేసే పెట్టుబడిదారులకు అది మరింత ఖరీదైనదిగా మారవచ్చు. ఇది అంత ర్జాతీయ డిమాండ్‌పై ప్రభావం చూపవచ్చు.



ఓటీటీలోకి వచ్చేసిన నాని సూపర్ హిట్ సినిమా 'ది ప్యారడైజ్'..

నేచురల్ స్టార్ నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో వచ్చిన సినిమా ' ది ప్యారడైజ్'. 'దసరా' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత వీరి కాంబినేషన్ లో తెరకెక్కిన ఈ సినిమాపై మొదటి నుంచి భారీ అంచనాలు ఉన్నాయి. అందుకు తగ్గట్టే పాటలు, గ్లింప్స్, ట్రైలర్ కూడా సూపర్ హిట్ అయ్యాయి. దీంతో రిలీజ్ కు ముందే నాని సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ అయ్యింది. అయితే సెప్టెంబర్ 24న ప్రపంచ వ్యాప్తంగా రిలీజైన ది ప్యారడైజ్ సినిమా అంచనాలు అందుకోలేకపోయిందని చెప్పవచ్చు. చాలా చోట్ల నాని సినిమాకు మిక్స్ డ్ టాక్ వచ్చింది. అయితే నాని నటన మాత్రం నెక్స్ట్ లెవెల్ అని చెప్పవచ్చు. అలాగే కలెక్షన్ కింగ్ మోహన్ బాబు శికంజా మాలిక్ అనే కరుడుగట్టిన విలన్ పాత్రలో భయపెట్టాడు.ఇక హీరోయిన్ కయాదు లోహర్ కూడా చాలా అందంగా కనిపించింది. మొత్తానికి ఓవరాల్ గా ది ప్యారడైజ్ సినిమాకు రూ. 180 కోట్లకు పైగా కలెక్షన్లు వచ్చినట్లు తెలుస్తోంది. థియేటర్లలో సంచలన విజయం సాధించిన ది ప్యారడైజ్ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేసింది. ది ప్యారడైజ్ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకుంది. 22వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కు తీసుకొస్తున్నట్లు ఇది వరకే అధికారిక ప్రకటన కూడా వచ్చింది.అందుకు తగ్గట్టుగానే గురువారం అర్ధరాత్రి నుంచే ది ప్యారడైజ్ సినిమా నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ అవుతోంది. తెలుగుతో పాటు తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లోనూ నాని సినిమా అందుబాటులో ఉంది.

శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ (ఎస్ఎల్వి సినిమాస్) బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ది ప్యారడైజ్ మూవీని నిర్మించారు. రాఘవ్ జుయేల్, సంపూర్ణేష్, ప్రియదర్శి, సోనాలి కులకర్ణి తదితరులు కీలక పాత్రలు పోషించారు. అనిరుధ్ ఈ మూవీకి స్వరాలు సమకూర్చారు. కాగా ది ప్యారడైజ్ థియేటర్ వెర్షన్ లో తొలగించిన సన్నివేశాలను ఓటీటీ వెర్షన్ లో జోడిస్తున్నట్లు ఇంతకు ముందు వార్తలు వచ్చాయి. అలాగే ఒక పాటను కూడా యాడ్ చేస్తున్నట్లు ప్రచారం జరిగింది. మరి ఓటీటీ వెర్షన్ లో ఏమైనా మార్పులు చేశారా? లేదా? అన్నది తెలియాల్సి ఉంది. ఇక ది ప్యారడైజ్ సినిమా కథ విషయానికి వస్తే.. ఈ సినిమా కథ 1980ల నాటి సికింద్రాబాద్ బ్యాక్‌డ్రాప్‌లో సాగుతుంది. సమాజంలో ఎలాంటి గుర్తింపు, కనీస పౌరసత్వ హక్కులు లేని 'సవారీ' అనే ఒక సంచార తెగకు చెందిన ప్రజల కథ ఇది. ఆ ప్రాంతాన్ని శాసిస్తూ, ఆ ప్రజలను బానిసలుగా చూస్తుంటారు షికంజా మాలిక్ (మోహన్ బాబు), అతని కొడుకు విక్రమ్ మాలిక్ (రాఘవ్ జుయల్) . వీరి అణచివేతపై ఆ తెగకు చెందిన సమ్మక్క (సోనాలి కులకర్ణి) అనే మహిళ మొదటిసారి తిరుగుబాటు చేస్తుంది. అలాగే ఆమె కొడుకు జడల్ (నాని) మాలిక్ శాసిస్తూ, ఆ ప్రజలను బానిసలుగా చూస్తుంటారు షికంజా మాలిక్ (మోహన్ బాబు), అతని కొడుకు విక్రమ్ మాలిక్ (రాఘవ్ జుయల్) . వీరి అణచివేతపై ఆ తెగకు చెందిన సమ్మక్క (సోనాలి కులకర్ణి) అనే మహిళ మొదటిసారి తిరుగుబాటు చేస్తుంది. అలాగే ఆమె కొడుకు జడల్ (ఎదారుణాలపై తిరుగుబాటు బావుటా ఎగురవేస్తాడు. తన జాతి ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం




ఆ సినిమా నేను చేయాల్సింది.. కానీ మిస్ అయ్యా..

సినీ ఇండస్ట్రీలో కొన్ని సినిమాలు ఒకరి కెరీర్‌ను పూర్తిగా మార్చేస్తుంటాయి. మరికొన్ని చిత్రాలు నటీనటుల జీవితాల్లో ప్రత్యేకమైన జ్ఞాపకాలుగా మిగిలిపోతాయి. అలాంటి సినిమాల్లో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటించిన 'గీత గోవిందం' ఒకటి. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకోవడమే కాకుండా.. ఈ జోడీకి ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన క్రేజ్‌ను తీసుకొచ్చింది. అయితే ఈ సినిమాలో మొదట హీరోయిన్‌గా మరో నటిని అనుకున్నారట. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న కలిసి నటించిన గీత గోవిందం 2018లో విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. పరశురామ్ దర్శకత్వం వహించిన ఈ రొమాంటిక్ కామెడీ చిత్రంలో విజయ్, రష్మిక కెమిస్ట్రీ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సినిమాతోనే వీరిద్దరి ఆన్‌స్క్రీన్ జోడీకి మంచి గుర్తింపు లభించింది. అయితే ఈ చిత్రంలో హీరోయిన్ పాత్ర కోసం మొదట నటి ఐశ్వర్య అర్జున్‌ను సంప్రదించినట్లు ఆమె వెల్లడించడం ఆసక్తికరంగా మారింది.

విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న కలిసి నటించిన గీత గోవిందం 2018లో విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. పరశురామ్ దర్శకత్వం వహించిన ఈ రొమాంటిక్ కామెడీ చిత్రంలో విజయ్, రష్మిక కెమిస్ట్రీ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సినిమాతోనే వీరిద్దరి ఆన్‌స్క్రీన్ జోడీకి మంచి గుర్తింపు లభించింది. అయితే ఈ చిత్రంలో హీరోయిన్ పాత్ర కోసం మొదట నటి ఐశ్వర్య అర్జున్‌ను సంప్రదించినట్లు ఆమె వెల్లడించడం ఆసక్తికరంగా మారింది.

ప్రముఖ నటుడు అర్జున్ సర్జా కుమార్తె అయిన ఐశ్వర్య అర్జున్.. తన సినిమాల ప్రమోషన్ల సందర్భంగా గీత గోవిందం గురించి మాట్లాడినట్లు వార్తలు వచ్చాయి. ఈ సినిమా తన ఖాతాలో పడాల్సిందని, కొన్ని కారణాల వల్ల ఆ అవకాశం చేజారిపోయిందని ఆమె చెప్పినట్లు ప్రచారం జరిగింది. ఆ తర్వాత ఈ చిత్రానికి పలువురిని పరిశీలించి చివరకు రష్మిక మందన్నను ఎంపిక చేశారు. గీత గోవిందం సినిమా తనకు దక్కకపోవడంపై ఐశ్వర్య అర్జున్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.ప్రముఖ నటుడు అర్జున్ సర్జా కుమార్తె అయిన ఐశ్వర్య అర్జున్.. తన సినిమాల ప్రమోషన్ల సందర్భంగా గీత గోవిందం గురించి మాట్లాడినట్లు వార్తలు వచ్చాయి. ఈ సినిమా తన ఖాతాలో పడాల్సిందని, కొన్ని కారణాల వల్ల ఆ అవకాశం చేజారిపోయిందని ఆమె చెప్పినట్లు ప్రచారం జరిగింది. ఆ తర్వాత ఈ చిత్రానికి పలువురిని పరిశీలించి చివరకు రష్మిక మందన్నను ఎంపిక చేశారు. గీత గోవిందం సినిమా తనకు దక్కకపోవడంపై ఐశ్వర్య అర్జున్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.తాను చేయలేకపోయిన కొన్ని సినిమాలు ఆ తర్వాత పెద్ద విజయాలు సాధించాయని ఆమె పేర్కొంది. దీంతో విజయ్ దేవరకొండ పక్కన రష్మిక స్థానంలో ఐశ్వర్య నటించి ఉంటే ఎలా ఉండేదనే చర్చ అభిమానుల్లో మొదలైంది. ఇక



ప్రభాస్ బర్త్ డేకు అదిరిపోయే ట్రీట్.. ఫౌజీ అప్డేట్ ఇచ్చిన నిర్మాత..

మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ ఎర్నేని, వై. రవి శంకర్ నిర్మాణంలో తెరకెక్కుతున్న "దొంగ నా కొడుకు" చిత్రం టీజర్ విడుదల కార్యక్రమం సినీ వర్గాలలో ఆసక్తిని రేకెత్తించింది. ఈ సందర్భంగా నిర్మాత వై. రవి శంకర్ మాట్లాడుతూ, ఈ చిత్రం నవంబర్ 13న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతుందని అధికారికంగా ప్రకటించారు. చిల్డ్రన్స్ డేకి ముందు విడుదల కావడంతో ఈ సినిమాకు మంచి ఆదరణ లభిస్తుందని, భారీ విజయం సాధిస్తుందని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. దర్శకుడు శ్రీను కంబాల రూపొందించిన కథ హాస్యాన్ని ప్రధానంగా నిలుపుకుంటుందని, కథ వినగానే చాలా సంతోషించామని తెలిపారు. యువ కథానాయకుడు మౌళి తన క్యారెక్టరైజేషన్‌తో సినిమా అంతటా ప్రేక్షకులను అలరిస్తారని, టైటిల్‌కు తగ్గట్లుగా అతను చేసే అల్లరి చిల్లరి పనులు సరదాగా ఉంటాయని పేర్కొన్నారు. "లిటిల్ హార్ట్స్" తర్వాత మౌళి సినిమా కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని చెప్పారుమైత్రీ మూవీ మేకర్స్ సంస్థ విభిన్నమైన జోనర్‌లలో సినిమాలు నిర్మిస్తూ వస్తోంది. రవి శంకర్ మాట్లాడుతూ, "ఇదివరకు ఒక ఎమోషనల్ సినిమా అయ్యింది. ఇమ్మీడియట్‌గా విడుదలైన రణబలి ఒక చరిత్ర, ఒక ధీరుడి కథ అయ్యింది. అలాగే నెక్స్ట్ ఈ ఫ్రైడే విడుదలయ్యే 401 ఒక హారర్ కథ. ఆ లెక్కన వెంటనే విడుదల చేసే దొంగ నా కొడుకు ఒక ఎంటర్టైన్మెంట్ కథ. ఇలా డిఫరెంట్ జోనర్స్ సినిమాలు వరుసనే అలా రావటం మా సంస్థలో కూడా చాలా ఆనందంగా ఉంది. అంటే అన్ని రకాల జోనర్లను టచ్ చేస్తున్నాం" అని తమ నిర్మాణ సంస్థ వైవిధ్యాన్ని నొక్కి చెప్పారు. "దొంగ నా కొడుకు" థియేటర్లలో పెద్ద విజయం సాధిస్తుందని, ప్రేక్షకులు తప్పకుండా చూడాలని కోరారు.ఈవెంట్ సందర్భంగా మీడియా ప్రతినిధులు, ప్రభాస్ నటిస్తున్న "ఫౌజీ", రామ్ చరణ్ 17వ సినిమా గురించిన అప్‌డేట్‌ల కోసం రవి శంకర్‌ను అడిగారు. దీనిపై స్పందిస్తూ, అక్టోబర్ 23న ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా "ఫౌజీ" సినిమా కథ, హీరో పాత్ర గురించి తెలియజేసే ఒక చిన్న వీడియోను విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఇది "బాహుబలి" లాంటి పెద్ద ఎక్స్పీరియన్స్‌తో కాకుండా, కేవలం సినిమా నేపథ్యం, పాత్ర పరిచయం కోసం



అనుపమ పరమేశ్వరన్‌పై క్రష్..

టాలీవుడ్‌లో తన అందంతో పాటు నటనతోనూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తాజాగా ఈ ముద్దుగుమ్మపై తనకున్న అభిమానాన్ని ప్రముఖ పాటల రచయిత కాసర్ల శ్యామ్ ఆసక్తికరంగా వెల్లడించారు. అనుపమను మొదటిసారి చూసినప్పుడే క్రష్ ఏర్పడిందని చెబుతూ.. ఆమెను ఆరాధిస్తానంటూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. అనుపమ పరమేశ్వరన్, నరేష్ వీకే, తరుణ్ భాస్కర్, అఖిల్ ఉద్దెమారి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'క్రేజీ కల్యాణం'. బద్రప్ప గాజుల దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను బూసం జగన్ మోహన్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ నెల 16న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా ప్రమోషన్లను చిత్ర బృందం వేగవంతం చేసింది. ఇటీవలే ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించగా.. తాజాగా 'క్రేజీ కల్యాణం బరాత్' పేరుతో మరో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది.ఈ వేడుకకు హాజరైన ప్రముఖ లిరిసిస్ట్ కాసర్ల శ్యామ్.. హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ గురించి మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అనుపమ అంటే తనకు క్రష్ అని, ఆమెను మొదటిసారి చూసినప్పుడే మనసు పారేసుకున్నానని సరదాగా తన మనసులోని మాటను బయటపెట్టారు. అనుపమపై తనకున్న అభిమానాన్ని వ్యక్తం చేస్తూ కాసర్ల శ్యామ్ మరో ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నారు. ఆమెను తాను 'అఆ' అని పిలుస్తానని చెప్పారు. ఇందులో 'అ' అంటే అనుపమ అని, 'ఆ' అంటే ఆరాధన అని వివరించారు. దీంతో ఈ కార్యక్రమంలో ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సినీ వేడుకల్లో సెలబ్రిటీలు చేసే సరదా వ్యాఖ్యలు అప్పుడప్పుడు నెట్టింట వైరల్ అవుతుంటాయి. ఇప్పుడు కాసర్ల శ్యామ్ చేసిన వ్యాఖ్యలు కూడా అలానే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. అనుపమపై తనకున్న క్రష్‌ను ఆయన వ్యక్తం చేసిన తీరు అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. మరోవైపు, 'క్రేజీ కల్యాణం' విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఈ సినిమా ప్రమోషన్లు కూడా అందరి అనుపమను తాను అంతలా ఆరాధిస్తానని చెబుతూ.. ఆమెకు తాను అభిమానిగా మారిపోయానని వెల్లడించారు.అంతేకాదు.. అనుపమకు నటనతో పాటు పాటలు పాడటంలోనూ మంచి ప్రతిభ ఉందని ప్రశంసించారు. ఆమె గాత్రాన్ని కూడా కాసర్ల శ్యామ్ కొనియాడారు. దీంతో ఈ కార్యక్రమంలో ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సినీ వేడుకల్లో సెలబ్రిటీవ్యక్తం చేసిన తీరు అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. మరోవైపు, 'క్రేజీ కల్యాణం' విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఈ సినిమా ప్రమోషన్లు టీలు చేసే సరదా వ్యాఖ్యలు అప్పుడప్పుడు నెట్టింట వైరల్ అవుతుంటాయి. ఇప్పుడు కాసర్ల శ్యామ్ చేసిన వ్యాఖ్యలు కూడా అలానే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. అనుపమపై తనకున్న క్రష్‌ను ఆయన వ్యక్తం చేసిన తీరు అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. మరోవైపు, 'క్రేజీ కల్యాణం' విడుదలకు సిద్ధమవుతున్న నకూడా అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. మరి అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో నటించిన 'క్రేజీ కల్యాణం' ప్రేక్షకులను ఏ మేరకు అలరిస్తుందో చూడాలి.



ఆ ఒక్క పని చేయకపోవడమే బెస్ట్.. డబ్బు సంపాదనలో ఇదే మంచి సలహా..

ప్రముఖ నటుడు, రచయిత హర్షవర్ధన్ ఇటీవలి ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో డబ్బు, ఆర్థిక నిర్వహణ, కుటుంబ సంబంధాలపై తన వ్యక్తిగత అభిప్రాయాలను, అనుభవాలను పంచుకున్నారు. ముఖ్యంగా, ఆర్థిక భద్రత, తల్లిదండ్రులతో అనుబంధంపై ఆయన చేసిన వ్యాఖ్యలు ఆకట్టుకున్నాయి. హర్షవర్ధన్ తన జీవితంలో జువీ×లకు ప్రాధాన్యత ఇవ్వరని స్పష్టం చేశారు. ఏదైనా వస్తువు కొనుగోలు చేసేటప్పుడు మొత్తం చెల్లించి కొనుగోలు చేయడానికే తాను ఇష్టపడతానని తెలిపారు. అయితే, ఇది ఆర్థికంగా సరైన పద్ధతి కాదని ఇటీవలి కాలంలో గ్రహించానని పేర్కొన్నారు. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ వంటి వాటి ద్వారా తాను ఆర్థిక విషయాలపై అవగాహన పెంచుకుంటున్నానని చెప్పారు. ఉదాహరణకు, పది లక్షల విలువైన కారును ఒకేసారి కొనే బదులు, కొంత డౌన్ పేమెంట్ చెల్లించి, మిగిలిన మొత్తాన్ని మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడిగా పెడితే కాలక్రమేణా ఎక్కువ లాభం వస్తుందని, దానితో కారు దాదాపు ఉచితంగా వచ్చినట్టవుతుందని వివరించారు. తనకు ఆర్థిక భారం ఉండకూడదనేది ప్రధాన లక్ష్యమని, డబ్బు కోసం ఇష్టం లేని పనులు చేయకూడదనే సిద్ధాంతాన్ని పాటిస్తానని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం తాను ఇష్టం లేని పనులు చేస్తున్నా, అవి డబ్బు కోసం కాదని, మొహమాటమో లేక మరొక అవకాశమో కావచ్చని తెలిపారు.

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters , rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.